# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 20 , డిసెంబర్ 2024 16 పేజీలు


## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించండి



16లో...




## విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి: ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ లో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీలను తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ శివసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాస దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.

2లో..

## బలగం సినిమా గాయకుడు పస్తం మొగిళయ్యకు పలువురు నివాళులు



- మంత్రి పొన్నం ప్రభాకర్ 50వేల ఆర్థిక సహాయం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ఆర్థిక సహాయం
- మృతుడి కుటుంబాన్ని పలువురి పరామర్శ

దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : 2023 సినిమా పరిశ్రమలో ప్రజల నాలుకల్లో మొదిలిన బలగం సినిమా గాయకుడు పస్తం మొగిళయ్య ఇక లేరు. గురువారం తెల్లవారు జామున వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మృతిచెందగా మొగిళయ్య స్వస్థలం దుగ్గొండి మండల కేంద్రానికి తీసుకురాగా పలువురు సినిమా పరిశ్రమ ప్రముఖులు రాజకీయ పార్టీ నాయకులు మొగిళయ్య పార్థీవ దేహానికి నివాళ్లర్పించారు. దుగ్గొండి మండల కేంద్రం జానపద గేయల కళాకారుడిగా పేరుపొందిన మొగిళయ్య మృతితో ఈ ప్రాంతంలో పలువురు సంతపం వ్యక్తం చేశారు.

2 లో..



## మళ్లీ మద్యం హోల్‌సేల్ అమ్మకం దందా



- మద్యమంతా బెల్టు షాపులకే అంటున్న జనం
- ఎక్సైజ్ అధికారులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

2 లో..

గూడూరు, ప్రభాతవార్త: నేరుగా మద్యం బెల్టుషాపులకు మద్యం అమ్మకాలు కొనసాగించే వ్యవహారం మళ్లీ ప్రారంభమైంది. రిటేల్ అమ్మకాలు జరపాల్సిన దుకాణంలో హోల్‌సేల్ విక్రయాలు చేపడుతూ కౌంటర్ల వద్దకు వెళ్లిన వినియోగదారులకు మద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి.

## కబ్జా కోరల్లో కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భూమి

- రూ. 10 కోట్ల స్థలం కబ్జాకు యత్నం ?
- గతంలో కబ్జా చేసి ఆ స్థలంలో కట్టిన ఇళ్లును కూల్చిన వేసిన జిల్లా అధికార యంత్రాంగం
- భూమి మాదేనని కోర్టుకు వెళ్లిన కొంత మంది
- ములుగు డిసిఓ, లిక్విడేటర్‌లపై కోర్టులో కేసులు
- ములుగు జిల్లా కలెక్టర్ ఈ భూమిని పరిరక్షించాలి

ములుగు, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భూమి కబ్జాకోరల్లో విలవిల్లాడుతుంది. సుమారు రూ. 10 కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు కొంత మంది ప్రయత్నం చేస్తున్నారు.



2 లో..







# విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

మొదటి పేజీ తరువాయి..

వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాస దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. సహనము, క్రమశిక్షణ, తదితర నైపుణ్యాలను క్రీడలు పెంపొందిస్తాయన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలు పండగ వాతావరణం లో జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో జిమ్నాస్టిక్స్ అనగానే ఒరుగల్లు గుర్తుకు వస్తుందన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కోచ్ లుగా, క్రీడాధికారులుగా పనిచేశారన్నారు. హనుమకొండ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో 15 జిల్లాల నుంచి 200 మంది బాలబాలికలు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం కాబోతుందన్నారు. గత 10 ఏళ్లలో స్పోర్ట్స్ కు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు క్రీడలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, చెడు వ్యసనాల వైపు మళ్లకుండా ఉంటారని అన్నారు. చదువులతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. క్రీడల్లో రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లాస్థాయిలలో క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. క్రీడలలో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలలో ఒకరు మాత్రమే విజయం సాధిస్తారని తెలిపారు. ముంబై నుంచి వచ్చిన క్రీడా అధికారులు క్రీడాకారులలో ని ప్రతిభను గుర్తిస్తారని అన్నారు. క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చీఫ్ మినిస్టర్స్ కప్ జిల్లాస్థాయి పోటీలు ముగియగా ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భూమి

మొదటి పేజీ తరువాయి..

కబ్జాకు యత్నించే వ్యక్తులు ఈ భూమి మాదేనని జిల్లా సహకార శాఖాధికారి, లిక్విడేటర్లపై హైకోర్టులో కేసులు సైతం వేశారు. తెలిసిన వివరాల ప్రకారం.., అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా లో పరకాల, ములుగు, నర్సంపేట ప్రాంతాలలో కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లను ఏర్పాటు చేసి రైతుల సంక్షేమానికి కృషి చేశారు. ఈ క్రమంలో మార్కెటింగ్ సొసైటీ లకు ధాన్యం నిలువ చేసేందుకు గోదాములు, ధాన్యం మరాడించి బియ్యం తయారు చేసేందుకు రైస్ మిల్లులను సైతం ఏర్పాటు చేశారు. అయితే ములుగు లో కూడా అదే విధంగా 1970 వ సంవత్సరంలో సర్వే నెంబర్ 1197/బి సర్వే నెంబర్లో మొత్తం 3 ఎకరాల 37 గుంటలు మహ్మద్ అంకూస్ పేరున భూమి ఉంది. అప్పట్లో కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అదే సర్వే నెంబర్లో 2 ఎకరాల 14 గుంటలు స్థలం 1197/బి సర్వే నెంబర్ లో మహ్మద్ అంకూస్ నుండి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించారు. రిజిస్ట్రేషన్ కు సంబంధించిన డాక్యుమెంట్ నెంబరు 492 / 1970 ఏడి గా రిజిస్ట్రేషన్ నమోదు అయి ఉంది. అదే స్థలంలో అప్పటి అధికారులు అన్ని అనుమతులు తీసుకొని గోదాములు, రైస్ మిల్లును నిర్మాణం చేపట్టారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు ఫంక్షనింగ్ జరిగిన రైతులకు ఎంతో మేలు చేసిన ఆ వ్యవస్థ కొన్ని కారణాల వలన ఆగిపోయింది. ఇక అప్పటి నుండి ఆ భూమిపై కొంత మంది కన్ను పడింది. ఆ సర్వే నెంబర్లో మొత్తం 3 ఎకరాల 37 గుంటలు ఉండగా సొసైటీ వారు 2 ఎకరాల 14 గుంటలు కొనుగోలు చేయగా, మిగతా భూమి పట్టేదారు అయిన మహ్మద్ అంకూస్ పేరున వారికే ఉంది. అయితే మిగిలి ఉన్న భూమిని సదరు పట్టేదారు మిగతా వారికి అమ్ముకోగా చేతులు మారిన భూమి ప్రస్తుతం కొంత మంది కొనుగోలు చేశారు. ఆ భూమి కాగితాలపై మాత్రమే ఉందని, మోకా వేరే చోట ఉందని సహకార అధికారులు అంటున్నారు. సొసైటీ స్థలంలోకి ఎన్ క్రోచ్ అయి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. గతంలో ఇదే స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకోగా ములుగు జిల్లా యంత్రాంగం ఆ ఇళ్లను కూల్చివేసి భూమిని కాపాడేందుకు కృషి చేశారు. ఈ నేపథ్యంలో మహ్మద్ కతేజాబీకి చెందిన సర్వే నెంబర్ 1197 /ఏ/ఆ లో 12 గుంటలు, మహ్మద్ మోహిన్ పాషా నుండి సర్వే నెంబర్ 1197 /ఏ/ఇ లో 13 గుంటలు కొనుగోలు చేసినట్లు కాగితాలు సృష్టించి లింకు డాక్యుమెంట్ తీసుకొని సహకార భూమిలోకి ఎన్క్రోచ్ అయ్యేందుకు యత్నిస్తున్నాడని డిసిఓ పేర్కొన్నారు. తనదేని అంటూ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ తెలిపారు. ఈ భూమి విషయంలో కో ఆపరేటివ్ శాఖపైనే కాకుండా తనపై డిసిఓపై వ్యక్తిగతంగా కూడా హైకోర్టులో కేసు వేశాడని అన్నారు. అయితే రెవెన్యూ అధికారులు ఆ సర్వే నెంబర్లో మొత్తం ఎంత భూమి ఉందో బౌండరీలు ఏర్పాటు చేసి, అందులో ఎవరెవరు ఇళ్లు కట్టుకున్నారో వారికి నోటీసులు ఇచ్చి పరిశీలన చేస్తే అసలు విషయం అంతా బయటికి వచ్చే అవకాశం ఉంది. కోట్లాది రూపాయల సొసైటీ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వ్యక్తుల నుండి ఈ భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ఏదీ ఏమైనా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ చొరవ తీసుకొని కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భూమిని కబ్జాదారుల నుండి కాపాడి రైతులకు మేలు చేయాలని పలువురు కోరుతున్నారు.

**కో ఆపరేటివ్ మార్కెటింగ్ భూమిని**

**కలెక్టర్ సహకారంతో కాపాడుతాం, ములుగు డిసిఓ సర్దార్ సింగ్**

ములుగు కో ఆపరేటివ్ సొసైటీ భూమిని జిల్లా కలెక్టర్ మరియు అధికారుల సహకారంతో కాపాడుతామని ములుగు జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ తెలిపారు. సహకార సంఘానికి చెందిన భూమిలోకి కొంత మంది కావాలని ప్రవేశించి ఆక్రమించాలని చూస్తున్నారని తెలిపారు. ఈ భూమి మాదేనని వారు హైకోర్టులో కేసు వేయడం జరిగిందని, కోర్టులను తాము గౌరవిస్తామని, కోర్టు ఎలా తీర్పు ఇస్తే దానికి అంగీకరిస్తామని ఆయన తెలిపారు. అయితే కో ఆపరేటివ్ సొసైటీ కి చెందిన భూమికి సంబంధించి అన్నీ రిజిస్ట్రేషన్ డ్యాకుమెంట్స్ ఉన్నాయని, దానికి సంబంధించిన కాగితాలను కోర్టులో సమర్పించినట్లు డిసిఓ పేర్కొన్నారు.

**సొసైటీ ఆస్తులు కాపాడటం నా బాధ్యత**

**డిసిఓ ఆఫీస్ లిక్విడేటర్ దేవేందర్**

ములుగు కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన ఆస్తులను కాపాడటం తన విధి అని, ఎలాగైనా ఆ భూములను కాపాడుతామని ములుగు డిసిఓ కార్యాలయం లిక్విడేటర్ దేవేందర్ తెలిపారు. సొసైటీ కి చెందిన భూమిక 2 ఎకరాల 14 గుంటల స్థలం సొసైటీకి చెందినదని, దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయని, కోర్టులో సైతం సమర్పించామని ఆయన పేర్కొన్నారు.

### బలగం సినిమా గాయకుడు

# పస్తం మొగిలయ్యకు పలువురు నివాళ్లు

మొదటి పేజీ తరువాయి..

దుగ్గొండి మండల కేంద్రం జానపద గేయల కళాకారుడిగా పేరుపొందిన మొగిలయ్య మృతితో ఈ ప్రాంతంలో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసి సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి రూపాయలు 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి మృతుని భార్య కొమురమ్మకు యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బలగం మొగిలయ్య యక్ష గాయకులుగా పాటల ద్వారా ఈ ప్రాంతంలో ఖ్యాతి పొందగా బలగం సినిమా అవకాశం రావడంతో బాలిబాలి తోడుగా మాతోనుండి అనే పాటతో సామాన్య ప్రజల్లో చెరగని ముద్ర వేశారు. మొగిలయ్యకు గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. దీనికి తోడు గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యం పాలయ్యాడు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుదలైన బలగం సినిమాలో పాడిన పాట శ్రోతలను ఆకట్టుకుంది. దీంతో మొగిలయ్య బలగం మొగిలయ్యగా పెరుగాంచారు. మొగిలయ్య మృతితో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య కొమురమ్మ, కుమారుడు సుదర్శన్‌లు ఉన్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, నాయకులు గుండెకారి రంగారావు, రవికుమార్, మేర్గు రాంబాబు, కామిశెట్టి ప్రశాంత్, అశోక్, రమేష్‌లు పాల్గొన్నారు. కాగా నాయకులు చెన్నారి కిరణ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ బట్టు పైడయ్య, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ రామారావు, సురేష్, శ్రీనివాస్, డ్యాగం శివాజీ, ధర్మారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మద్యం హోల్‌సేల్ అమ్మకం దందా

మొదటి పేజీ తరువాయి..

స్థానికంగా మూడు మద్యం దుకాణాలు కొనసాగుతుండగా సిండికేట్ వ్యవహారంతో ఒక దుకాణాన్ని ఏకంగా హోల్‌సేల్ కౌంటర్‌గా మార్చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. రిటేల్ కౌంటర్ ద్వారా నేరుగా వినియోగదారులకు మద్యం అందించాల్సిన దుకాణదారులు ఇందుకు భిన్నంగా అదే దుకాణంలో మరో కౌంటర్ ఓపెన్ చేసి బెల్టు షాపుల నిర్వాహకులకే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. రిటేల్ కౌంటర్ ద్వారా మద్యం ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సి ఉండగా ఎక్కువ శాతం ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లతో బెల్టు షాపులకు ఈ కౌంటర్ ద్వారా మద్యం విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఇటీవల ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు కూడా దాడి జరిపి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలతో హోల్‌సేల్ విక్రయాలు చేస్తున్న కౌంటర్‌ను ఆ అధికారులు సీజ్ చేసారు. ఆ తర్వాత కొద్దిరోజులకు దుకాణం తెరిచిన వ్యాపారులు మళ్లీ బెల్టు దుకాణాలకు హోల్‌సేల్ మద్యం అమ్మకాలను షురూ చేసారు. దీంతో రిటేల్ విక్రయాలను పక్కకు పెట్టిన వ్యాపారులు ఈ కౌంటర్ దగ్గరకు వెళ్లిన వారిని వారు కోరిన మద్యం లేదంటూ తిప్పిపంపిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. లాభాల కోసం సిండికేట్ దందా నడుపుతున్న మద్యం వ్యాపారులు బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారని, దీనిపై స్థానిక ఎక్సైజ్ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకోవాలి...** అనుమతి లేకుండా హోల్‌సేల్ మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ అధ్యక్షుడు బీదురు వెంకన్నలు డిమాండ్ చేసారు. ఈమేరకు బిఆర్ఎస్‌పార్టీ ప్రతినిధి బృందం బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రం అందజేసారు. అధికారులు అందుబాటులో లేని కారణంగా ఫిర్యాదు పత్రాన్ని కార్యాలయంలో ఉన్న సిబ్బందికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మూడు మద్యం దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు కొనసాగించాల్సి ఉండగా విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం అమ్ముతున్నారని, బెల్టు షాపులకు మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణం ద్వారా హోల్‌సేల్‌గా మద్యం విక్రయిస్తున్నారని అన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు హోల్‌సేల్ కౌంటర్‌లో బెల్టుషాపుల నిర్వాహకులకు మద్యం అమ్ముతున్నారని, బెల్టు షాపుల్లో అంతకంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆరోపించారు. మద్యం దుకాణాల్లో దొరకని బ్రాండులు బెల్టు షాపుల్లో దొరుకుతున్నాయని అన్నారు. రాత్రి పది గంటల వరకు తెరిచి ఉండాల్సిన మద్యం దుకాణాలను 9 గంటల లోపే మూసివేస్తూ వినియోగదారులు బెల్టుషాపులకు వెళ్లే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు తమ నిర్లక్ష్యాన్ని విడనాడి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హోల్‌సేల్ మద్యం అమ్మకాలను నిలిపివేయాలని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీంపాషా, నాయకులు సంపంగి రాములు, ఎదునూరి వెంకన్న, భూక్య సురేషనాయక్, మాజీ సర్పంచ్ ముదురు భిక్షపతి, ఎస్సీసెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య ఉన్నారు.

## 21న క్రీడల్లో విజేతలకు బహుమతుల అందచేత

*జనగామ టౌన్, డిసెంబరు19 ప్రభాతవార్త :*

సీఎం కప్2024 టోర్నమెంట్‌లో భాగంగా జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి ఈనెల 21వ తేదీన బహుమతులను అందచేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల16 నుండి 20వ తేదీ వరకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్, బాక్సింగ్, కరాటే, వివిధ క్రీడా విభాగ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన వారు, రాష్ట్రస్థాయికి వివిధ క్రీడల్లో ఎంపికైన వారికి ఈనెల21 ఉదయం 9.00 గంటలకు జనగామజిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియం లో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా, ప్రజా ప్రతినిధులచే గెలుపొందిన వారికి బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందచేయడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో వివిధ క్రీడా విభాగాలలో విజేతలైన క్రీడాకారులు, రాష్ట్ర స్థాయికి వివిధ క్రీడలయందు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 21 ఉదయం 9.00 గంటలలోపు జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో హాజరు కావల్సిందిగా కోరారు.

## మాలలను అరెస్టుచేయడం అన్యాయం

*బచ్చన్నపేట, డిసెంబరు19 ప్రభాతవార్త :*



ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరగడం కోసం మాలలకు జరుగుతున్నటువంటి అన్యాయాల కోసం అడిగేందుకు వెళ్లుతున్న మాలలను అరెస్టు చేయడం అన్యాయమని జనగామ జిల్లా తెలంగాణ మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన కాడి నుండి ప్రభుత్వం సర్వేల ప్రకారం ఎవరు లబ్ధిపొందారు ఎవరికి అన్యాయం జరిగిందని శాస్త్రీయంగా సర్వేచేసిన తర్వాతనే రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల రాజ్యాధికారంకోసం పోరాటం చేస్తుంటే కొన్నిపార్టీలు విడదీసి పరిపాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ దళితులను రాజ్యాధికారం దూరం పెట్టడంలో భాగమే ఈ దళితులమధ్య చిచ్చుఅన్నారు. అరెస్టు అయిన వారిలో తమ్మడి మహేందర్. చెవులరాజేష్. మల్యాలసురేష్ ఉన్నారు.

## అభివృద్ధికి పాటుపడాలి

*తరిగొప్పుల, డిసెంబరు19 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేనితనంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతున్న మాటలు సరైనవి కావని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ గురువారం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో మండలంలో సీసీ రోడ్లు, హైమస్ట్ లైట్లు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే పల్లా అభివృద్ధి చేయలేక ఓర్వలేనితనంతో కొమ్మూరి ప్రోటోకాల్ పాటించడం లేదని నిందించడం సమంజసం కాదని, గత బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్సీగా ఉండి ప్రజలకు చేసిన సేవ శూన్యం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న ప్రజాసంక్షేమ అభివృద్ధి పనులకు సహకరించి కలసి రావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామఅధ్యక్షుడు పండుగ కనకయ్య, నాయకులు అర్జుల పోసిరెడ్డి, ఎర్రవెల్లి పోచయ్య, దామెర లూకా కల్వరాజు, భీమా, ఎడ్ల నవీన్, మాన్సింగ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలకు సిరివల్లి ఎంపిక

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 19,ప్రభాతవార్త :*

50వ జూనియర్ జిల్లాస్థాయి కబడ్డీ బాల బాలికల సెలక్షన్స్ జడ్పీహెచ్ఎస్ ఆలేరు క్రీడ మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ము ఖ్యఅతిథిగా గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ క్రీడల్లో యాదగిరిగుట్టకు చెందిన గుడాల సిరివల్లి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సిరివల్లి తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైనందుకుగాను ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరుట్ల కిషోర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## మాలమహానాడు సభ్యులు ముందస్తు అరెస్ట్

*తరిగొప్పుల, డిసెంబరు19 ప్రభాతవార్త :*



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరగబోయే హలోమాల ఛలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం అన్యాయమని మాల మహానాడు మండల అధ్యక్షుడు సానాది పోశయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు మాల భవిష్యత్తును నాశనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ వైఖరికి నిరసనగా ఛలో అసెంబ్లీ ముట్టడి చేస్తున్నందున పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అమానుషం అన్నారు. ఎన్నివిధాలుగా మాలలను తొక్కిపెట్టి అణచివేయాలని అరెస్టులు చేసినా అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేసి తీరుతామన్నారు. పోలీసులచే అరెస్టు అయిన వారిలో మండల ఉపాధ్యక్షుడు ఎండబట్ల చంద్రమోళి, గ్రామ అధ్యక్షుడు గునిగంటి రవి, ఉపాధ్యక్షుడు గునిగంటి రాజు, కులపెద్ద మంచినీళ్ల ప్రభాకర్ ఉన్నారు.

## ఉచిత గుండెపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

### - జేవీవీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు

*జనగామ టౌన్, డిసెంబరు19 ప్రభాతవార్త :*

ఉచిత గుండెపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జేవీవీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవిత ఫలితంగా అనేకమంది గుండె జబ్బులతో బాధపడుతున్నారని, వైద్య ఖర్చులు అందరికి అందుబాటులో లేని కారణంగా పేదవారికి వైద్యం అందించాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక, ఆరబిందో ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రముఖ గుండెవ్యాధి నిపుణులు, పద్మశ్రీఅవార్డ్ గ్రహీత ప్రసాద్‌రావు నేతృత్వంలో ఈనెల 21వ తేదీన శనివారం ఉదయం10గంటల నుండి చంపక్‌హిల్స్‌లో హార్ట్ స్క్రీనింగ్ టెస్ట్‌ల కొరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు తెలిపారు. ఈసదవకాశాన్ని ఎక్కువసంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

### -జడ్‌పి సిఇఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తున్న చేసుకున్న అర్హులైన లబ్దిదారులఎంపికకు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన సర్వే జరుగుతున్నతీరును, పంచాయతీకార్యదర్శులు సేకరిస్తున్న సమాచారాన్ని, అన్లైన్లో అప్లోడ్ చేయడం, సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలోగాఎలాంటి తప్పులు లేకుండా సర్వేని పూర్తి చేయాలన్నారు. అయన వెంట ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శిపాక రాజశేఖర్‌యాదవ్‌లున్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని బకాల్‌వాడ జిల్లా పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాలను ప్రతీక్ పౌండేషన్ సీఈవో గోనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన పదవతరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలపరిశీలిన, సిలబస్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ కొరకునిర్దేశిత లక్ష్యాలను నిర్ధారించుకొని ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. పదవ తరగతి పరీక్షలో మంచి ఫలితాలనుసాధించి బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారుపి. కరుణాకర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులున్నారు.

## తుర్కపల్లి మండలంలో నూతన బూత్ కమిటీల ఎన్నిక

*తుర్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామం లో 51 వ బూత్ అధ్యక్షునిగా దొనికల ప్రభాకర్, గంధమల్ల గ్రామంలో 57,58,60 వ బూత్ అధ్యక్షులుగా భీ నరసింహులు, బోళ్ల జంగిర్, శోభన్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా. ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనగా బూత్ అధ్యక్షులను అభినందిస్తూ నియామక పత్రాలను అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ జెండా ఎగరావేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ , ఎన్నికల పరిశీలకులు గోనె కృష్ణ, భీన్నారం కనకయ్య దళిత మోర్చా మండల అధ్యక్షులు బర్ల లచ్చయ్య, కొండాపూర్ మాజీ అధ్యక్షులు గోనె విజయ్, తాటికొండ ప్రకాష్, యెయ్యముల కనకరాజు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ.

*రాజాపేట డిసెంబర్ 19 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలో గురువారం సిపిఐ 100 సం వత్సరాల ఆవిర్భావ ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈనెల 30వ తేదీన నల్గొండ ఎన్జి కాలేజీ గ్రౌండ్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*ఆలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణంలో బలిదే రాములు గృహంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, నేత చింతపండు సుదర్శన్ పటేల్ ,గోపరాజు వాసు తదితరులు పాల్గొన్నారు






## ఏకసభ్య కమీషన్‌ను కలవడానికి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఏబిసిడీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమీషన్ డా.జస్టిస్ షమిన్ అక్తర్(మాజీ న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు) ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం హన్మకొండకు కలెక్టర్ కార్యాలయంకు వచ్చిన సందర్భంగా కలవడం కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బొడ్డు రాజబాబు మాదిగలు కలిసినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సజావుగా నిర్వహించాలి

-ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి నాగరాజు
-కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



**కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సజావుగా నిర్వహించాలని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి నాగరాజు అన్నారు. కాటారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్దిదారుని వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లబ్ది దారుల వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*నాంపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:*

ఈ నెల 28,29,30 తేదీలలో జరిగే రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ అన్నారు.గురువారం నాంపల్లి ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్‌ను మండల విద్యాధికారి మల్లిఖార్జునరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లా డుతూ ఈ నెల 28,29,30 తేదీలలో రాష్ట్ర 6వ మహాసభలు నల్లగొండ లోని లక్ష్మి గార్డెన్స్‌లో జరుగనున్నట్లు తెలిపారుఈ కార్య క్రమంలో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకనన, ఉపాధ్య క్షులు నల్లేటి వెంకటయ్య,కొండమీది కృష్ణవేణి,నాయకులు దీవంత్ పాల్గొన్నారు.

## రైతుల పేరు మీద పట్టాలు అయ్యే వరకు పోరాటం ఆగదు

-దృష్టిని మరల్చాలని చూస్తే పలిమెల ప్రజలు నమ్మరు
-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి



**పలిమెల, డిసెంబర్ 19, ప్రభాతవార్త** పూటకో ఆబండం వేసి ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తే పలిమెల ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆరోపించారు. గురువారం తిరుపతి మాట్లాడుతూ..గత 20సంవత్సరాలుగా భూములు పోకుండా రైతుల పక్షాన నిలబడి కొట్లాడినట్లు తెలిపారు. మునుముందు కూడా రైతుల పేరు మీద పట్టాలు అయ్యే వరకు పోరాటం ఆగదని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అబద్దాలను బంద్‌చేసి దక్కన్ కంపెనీ రిజిస్ట్రేషన్‌లు రద్దు చేసి రైతుల పేర్లపై రిజిస్ట్రేషన్‌లు చేపించే కార్యక్రమం చేపట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కొంతమంది నాయకులు స్థానిక ఎన్నికల కోసం తహతహలాడి స్థానిక నాయకులను, స్థానిక సమస్యలను తప్పుదోవ పట్టించి రైతులకు అన్యాయం చేసే విధంగా మెదులుతున్నారని ఆరోపించారు. రైతులను, బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. త్వరలో పుట్ట మధు నాయకత్వంలో కేసిఆర్, కేటీఆర్‌ను కలిసి స్థానిక సమస్యలు, పరిస్థితులను వివరిస్తామని తెలిపారు. పలిమెల మండల ప్రజలు, రైతులు, బిఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు సజావుగా అందివ్వాలి

-గ్రామీణ ప్రజలు పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..
-సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్





**కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో పోస్టల్ అభివృద్ధి, ప్రజాసేవలపై గురువారం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. సబ్ డివిజనల్‌లో పని చేస్తున్న కాటారం, మహదేవపూర్ పోస్టఆఫీస్ పరిధిలోని వారంతా కార్యక్రమానికి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ గ్రామీణ ప్రాంత మహిళలకు ఏవిధంగా సేవలందిస్తున్న విషయాన్ని కులంకుశంగా చర్చించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ప్రతి గ్రామానికి ఒక పోస్ట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈప్రాంత వాసులకు సేవలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సజావుగా అందుతున్నాయా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకింగ్ సేవలు వారికి అందుబాటులో ఉండవని కావున ప్రజలకు పోస్టల్ సేవలను మరింత విస్తృతపరచి గ్రామీణ ప్రాంత ప్రజలకు నమ్మకంగా పోస్టల్ సేవలు నిలవాలన్నారు. సిబ్బంది విధుల్లో భాగంగా అశ్రద్ధ వహించరాదని, బ్యాంకింగ్ సేవలకు ధీటుగా పోస్టల్ సేవలు ఉండాలన్నారు. సమావేశంలో మెయిల్ ఎవర్ సీర్ సత్యం, సీనియర్ బిపిఎం సురేష్ రెడ్డి, కుడుదుల కిష్టయ్య, రవి, జానీ, చింతకాని బిపిఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వినతి

*మహదేవపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



హన్మకొండలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ కమీషన్ సమావేశం నిర్వహించి ఎస్సీ వర్గీకరణ అమలుపై ఎస్సీలలో ఉండే ఉపకులాలకు వర్గీకణ ఏవిధంగా ఇంప్లిమెంట్ చేయాలో ఆహ్వానం పలుకగా ఎమ్మార్పీఎస్, బేడ, బుడగ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ కమీషన్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని, జీవన విధానాలు మారాలంటే వర్గీకరణ కావల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, సీనీయర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, తూటిచెర్ల దుర్గయ్య తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## నూతన ఉపాధ్యాయుల వేతనాలు సకాలంలో చెల్లించాలి

**నాంపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:** డిఎస్‌సి 2024 ద్వారా ఎంపికై నాంపల్లి మండలంలో నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యా యుల వేతనాలు సకాలంలో చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ నాయకులు అన్నారు.ఈ మేరకు గురువారం నాంపల్లి ఎస్‌టివోకు టిఎస్‌యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న పాల్గొన్నారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :*



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డాక్టర్.అంబేద్కర్‌పై అనుచిత వాక్యాలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు వద్ద డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమీత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాటా డుతూ అమిత్ షా పార్లమెంట్‌లో ఈ వాక్యాలు చేయడం భారతదేశానికే అవమానం అని వెంటనే తన వాక్యలను వెనక్కి తీసుకోవాలని, ఆయనను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలనీ కాకతీయ యూనివర్సిటీ డిఎస్ఎ కన్వీనర్ శివ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులను, ప్రజాస్వామిక వాధులను ఐక్యం చేసి బీజేపీ, దాని అనుబంధ మనువాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు రాజేష్ అనిల్, సునీల్, సంజయ్, సూర్య, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డిఎస్‌పి రిలే నిరాహార దీక్షలు

*మర్రిగూడ,డిసెంబర్19,ప్రభాతవార్త:*

విద్య వైద్యం,భూమి,ఇల్లు,ఉపాధి పేదలకు అందించేవిదంగా చర్యలు చేపట్టాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజుకు చేరాయి.మర్రిగూడ చౌరస్తాలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో ఆ పార్టీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన

. శాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

:శాయంపేట మండల కేంద్రం లోని 6వ వార్డు కి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ మేరకు 6వ వార్డు ప్రజలు మాట్లాడుతూ గత 8 నెలలుగా నల్లా నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లా నీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, 8 నెలలుగా వాటర్ ప్లాంట్ నీరు కొనుక్కొని అవస్థలు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కరించాలని చెప్పుకోవడానికి ఎంపీడీవో కార్యాలయానికి వస్తే ఎంపీడీవో సమయానికి ఇక్కడ లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ



కార్యదర్శి దృష్టికి మా సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోకుండా మోటార్ కాలిపోయిందని సాకులు చెబుతున్నాడు తప్ప సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని వాపోయారు. ఇప్పటికైనా నల్లా నీరు సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ప్రచురణలు నిలిపివేయడం కుట్ర కాదా

శాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశ ప్రజలకు జీవించడానికి కావలసిన జీవించే హక్కు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్



ఆలోచనలను విస్తరింప చేయాలనే ఆలోచన పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయపరమైంది

ప్రభాతవార్త సుబేదారి:

ఎస్సీ వర్గీకరణ న్యాయపరమైందని తద్వారా ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని కోరుతూ రా ష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ షమీం అక్తర్ కి మా దిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యద ర్శి జిల్లా రమేష్ బాబు వినతి పత్రం అందజేశారు. గురువారం హనుమ కొండ కలెక్టర్ కార్యాలయంలో ఆ యనను కలిసి వినతి పత్రం అందిం చారు. ఎస్సీ వర్గీకరణ న్యా యమైన పోరాటమేనని దీనివలన ఎస్సీలలో ఉన్న మిగతా ఉపకులాలకు న మ న్యాయం జరుగుతుందని అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్న న మ సమాజం ఏర్పడుతుందని వివ రించారు. రాజ్యాంగం ద్వారా అం దిన ఫలాలు అందరికీ అందు తా యని ఆయన వినతి పత్రంలో పే ర్కొన్నారు. మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గతంలో 199495 సంవత్స రాలలో ఉషా మెహ్రా కమి షన్ అలాగే తర్వాత వచ్చిన రా మరాజు కమిషన్లు కూడా వర్గీక రణ పట్ల వివరాలు సేకరించి వర్గీకరణ చేయడం సమంజసమేనని వివరణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీలకు సంబంధించిన అన్ని అవకాశాలను ఒకే వర్గం తీసుకుం టున్నారని ఉపకులాలకు అన్యా యం జరుగుతుందని కేవలం వర్గీక రణ వల్ల మిగతా అన్ని ఉప కులా లకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అ ధ్యక్షులు కంజర్ల భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి. ము రళి ఉపాధ్యక్షులు సదరం రామా రావు ,ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి మరియు కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, మధు, బాబు, కార్యదర్శు లు వడ్డేపల్లి రాజు, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## రూప్సీ రాజేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయపర్తి మండల ముదిరాజ్ సంఘం నాయకులు..

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19

రాయపర్తి మండలంలోని ముదిరాజ్ మహసభల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిరుమలయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన వెంకన్న గారిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ముద్రబోయిన వెంకన్న గారు ముదిరాజ్ మహసభల అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ముదిరాజ్ సంఘ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ముదిరాజ్ కులానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు, ముదిరాజ్ కులం ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.. ముదిరాజ్ సంఘం కుల సభ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం కృషి చేస్తే, మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రోత్స హించారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, సోడపు శ్రీనివాస్ ముదిరాజ్ ముద్ర బో యినా రమేష్ ముదిరాజ్ ముద్ర బో యిన నాగరాజు ముదిరాజ్ నరసింహులు రమేష్ ముదిరాజ్ గుంటుక యాకన్న ముదిరాజ్ కాగిత వెంకన్న ముదిరాజ్, స్థానిక నాయకులు, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు..

## విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి

మేళ్లచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నషాముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్అధికారి దేవిశెట్టి రమణ మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మాదక ద్రవ్యాల నివారణ గు రించి వివరించారు. విద్యార్థులంతా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక

డిసెంబర్ 19, ప్రభాతవార్త సుబేదారి

:ఈరోజు హనుమకొండ కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీం అక్తర్( మాజీ న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు) ఉప వర్గీకరణ మరియు వివర్ణాత్మక అధ్యాయం నిర్వహించడం కోసం నియమించిన కమిటీ ఎస్సీ కులాల్లోని 59 కులాల్లో వర్గీకరణ పై అభిప్రాయాలు సేకరించడం జరిగింది. ఈ కమిషన్ ముందుకు ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి మాదిగ ఎంప్లాయిస్ అన్ని డిపార్ట్మెంట్ లో నుండి ఉమ్మడిగా కలిసి ఏకసభ్య కమిషన్కు నివేదిక సమర్పించడం జరిగింది . ఈ రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో ఉన్న 59 కులాలు వారి వారి నిష్పత్తి ఆధారంగా రిజర్వేషన్ ఫలాలు అందే విధంగా సామాజిక ఆర్థిక రాజకీయ ఉద్యోగ ఉపాధి విద్యా ఇతర రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 12 శాతం గా ఉంది అని గత గణాంకాలను బట్టి తెలుస్తుంది. కనుక ఆ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మాదిగలకు మాదిగ ఉపకులాలకు సరైన న్యాయం చేయాలని కమిషన్కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రంగ సంస్థ ల ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్సి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి మాదిగ, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ కుమ్మరి రాజన్న మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ( ఫారెస్ట్ డిపార్ట్మెంట్) కొత్తూరు ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు (టీచర్స్ డిపార్ట్మెంట్) సోమవారం ఐలన్న మాదిగ, ఎం ఈ ఎఫ్ హన్మకొండ జిల్లా ఇంచార్జ్ ఆకారపు మురళి మాదిగ, టి జి ఎస్ ఆర్ టి సి కేయూ ఇంచార్జ్ బొక్క మొగిలి మాదిగ, వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయం మాదిగ (హెల్త్ డిపార్ట్మెంట్), వనపాకల రాజయ్య మాదిగ, మునిగాల రవి మాదిగ, (ఎన్ ఐ టి డిపార్ట్మెంట్), కరుణాకర్ మాదిగ సుద్దాల కుమార్ మాదిగ, ( ఎస్సీ కార్పొరేషన్ డిపార్ట్మెంట్) నెల్సన్ మాదిగ, హెల్త్ డిపార్ట్మెంట్ సుమలత మాదిగ, వీరేందర్ మాదిగ, కుమార్ మాదిగ, సంపత్ మాదిగ, మందరాజు మాదిగ, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఇన్చార్జ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

డిసెంబర్ 19, ప్రభాతవార్త బాలసముద్రం :



టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం రేపు 20.12.2024 శుక్రవారము రోజున డయల్ యువర్ డి.ఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్ రావు గారు తెలిపారు. 20.12.2024 న శుక్రవారము ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9866373825 ఫోన్ నంబరు కు సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పులరూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమములో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియ జేయవలసిందిగా డిపో మేనేజర్ గారు కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె నేరుగా 9866373825 ఫోనులో సంప్రదించాలని కోరారు.

### రాయపర్తి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసిన ఝాన్సీ రెడ్డి,

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19



పాలకుర్తినియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని ముదిరాజ్ మహా సభల మండల అధ్యక్షులుగాఎన్నికైనసంద ర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి నరాయపర్తి మండల ముదిరాజ్ మహా సభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు మరియు కార్యవర్గాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగింది. ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి దేవస్థాన ఛైర్మన్ కృష్ణమాచార్యులు ఏ ఎం సి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి మండల ముఖ్య నాయకులు, ప్రముఖులు మండలంలోని వివిధ గ్రామల ముదిరాజ్ సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## పరకాల ఏసీపీ కి పుష్పగుచ్ఛం అందజేత

. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు

.శాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



పరకాల ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబు ను శాయంపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు మర్యా దపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాండిసెంబర్

ప్రభాతవార్త బాలసముద్రం

:నేడు అనగా ది 20122024 న హనుమకొండ డిపోలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీ ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, ఆయినవోలు, పర్వతగిరి, సంగేమ్, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్ మరియు వరంగల్ హనుమకొండ కాజీపేట పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధి మరియు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను 9959226049 ఫోన్ చేసి తెలుపవలసిందిగా డిపో మేనేజర్ శ్రీ ధరం సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అంబేద్కర్ ను అవమాన పరిచినందుకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



*ములుగు డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా పార్లమెంటు నిండు సభలో మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు క్షమాపణ చెప్పాలని లేకుంటే రాజీనామా చేయాలని ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించగా బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి పసులోది ముఖేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని లేకుంటే అంబేద్కర్ విగ్రహం ముందు క్షమాపణ చెప్పాలని ముంజల బిక్షపతి గౌడ్ ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే అమిత్ షా ఎక్కడ రాజ్యాంగ ప్రకారమే పార్లమెంటులో అడుగుపెట్టిన అమిత్ షా రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటు అని ముంజల అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగం లేకుంటే అమిత్ షా కేంద్ర మంత్రి అయ్యేవాడ అని ముంజాల బిక్షపతి అన్నారు భారతదేశానికి ప్రపంచానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దేవుడు అని ముంజల అన్నారు. అంబేద్కర్ దయవలనే రిజర్వేషన్లు పార్లమెంటులో మాట్లాడే స్వేచ్ఛ అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ పౌరులు సమానత్వం కలిగి ఉండడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయవల్లనే అని ముంజల అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే రాజ్యాంగం రాయకుంటే మనం ఏమి అయిపోతుమో అని ముంజల అన్నారు. దేశం కోసం అంబేద్కర్ జీవితాన్నే త్యాగం చేసినారు కనీసం కుటుంబాన్ని కూడా లెక్క చేయలేదు. దేశం కోసం కుటుంబాన్ని త్యాగం చేసినారు అటువంటి మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ముంజల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ పార్టీ ఏఐటీయూసీ ములుగు జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్ సామాజిక న్యాయ పోరాట వేదిక ఉపాధ్యక్షులు గంగారపు రాజు కార్యవర్గ సభ్యులు గంగారపు అన్వేష్ ఎర్రబెల్లి రమేష్ టి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్ డివైఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**బిజెపి విధానాలతో భారత దేశ ప్రతిష్టకు ముప్పు**
**జమిలి ఎన్నికల పేరుతో మరోసారి మోసపూరిత కుట్ర**
**కుల మతాల మధ్య విభేదాలు**
**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మనుధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్ని స్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో ఒకే పార్టీ అది బిజెపి మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని అన్నారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బిజెపి తీసుకొస్తుందని, నిరుద్యోగం, పేదరికం పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను పౌరుల హక్కులను హరిస్తుందని విమర్శించారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో బిజెపి ప్రభుత్వం నాటకమాడుతుందని జెమిని ఎన్నికలు కాదని దామాషా ఎన్నికలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు చట్టాలు రద్దుచేసినామని చెప్పి మరోసారి దొడ్డిదారిన రైతు చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నిస్తుందని అన్నారు. ఆందోళన చేస్తున్న రైతులపై లాటి చార్జ్ భాష్ప వాయువు గోళాలను ప్రయోగించి రైతాంగాన్ని మరోసారి దగా చేయడం కోసం కుట్ర చేస్తుందని విమర్శించారు. భారత ప్రజలకు దిక్సూచిగా ఉండే భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ అవమానపరచడం భారతదేశ ప్రజలను అవమానం పరిచినట్టేనని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యక వాదులు ఐక్యమై మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుతుమ్మల వెంకటరెడ్డి, పొదిల్ల చిట్టిబాబు, రఘుపతి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు గుండు లెనిన్, క్యాతం సూర్యనారాయణ, కొట్టెం కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు, వంక నాగేష్, గోపిశెట్టి ఐలయ్య, ఎస్డి అంజాద్, అంబాల పోషాలు, ముమ్మడి ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా మీద దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి

**ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి.**
**పార్లమెంటులో వ్యాఖ్యలు చేయడం హిందుత్వ ఉగ్రవాదానికి నిదర్శనం.**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** రాజ్యాంగ బద్ధమయిన పదవిలో ఉంటూ లౌకికవాదాన్ని విస్మరించి నిండు పార్లమెంటులో అంబేద్కర్ పై అనుషిత వ్యాఖ్యలు చేయడాన్ని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు.ఏడుసార్లు దేవుణ్ణి స్మరిస్తే స్వర్గానికి వెళ్తారు,అంబేద్కర్ ని తలుచుకుంటే ఏమొస్తది అనడం బిజెపి మనువాద సిద్ధాంతాన్ని బహిర్గతం చేసిందన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం దేశ ప్రజలకు మత స్వేచ్ఛ హక్కు కల్పించింది రాజ్యాంగం అన్నారు. భారత ప్రజలమైన మేము మాకు మేముగా రాజ్యాంగాన్ని సమర్పిస్తున్నామని ప్రవేశికలో రాసి ఉందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ దేవుడు అనే ప్రస్తావన లేదని గుర్తు చేశారు. దేశంలో రోజు రోజు కి హిందుత్వ ఉన్మాదం పెరుగుతోందన్నారు. రాజ్యాంగాన్ని అంగీకరించని ఆర్ఎస్ఎస్ గుండాల లక్ష్యం మనువాద స్థాపనే అన్నారు.దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు డబ్బు, మతం అనే సామాజిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత నల్ల దొరల నుండి అణగారిన వర్గాలను రక్షించేందుకు రూపొందించిన సామాజిక వజ్రాయుధం రాజ్యాంగం అన్నారు.ప్రజాస్వామ్య స్థాపన రాజ్యాంగం వల్లనే జరిగిందన్నారు. హిందుత్వ ఉగ్ర మూకల దాడులు దేశంలో చట్టబద్ధం అయ్యే దిశగా పాలన కొనసాగుతోందని విమర్శించారు.ఇది దేశ ప్రజలను ఎంతో కలవర పెడుతోంది అన్నారు.ఇది ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు.ప్రజాస్వామ్యం పై పార్లమెంట్ సాక్షిగా దాడి జరిగినాదన్నారు. భిన్నత్వాన్ని, దేశ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా ఉన్న అమిత్ షా వ్యాఖ్యలను దేశం మొత్తం ఖండించాలని పిలుపునిచ్చారు. మహిళా రెసర్వేషన్ విషయం లో ఇచ్చిన హామీకి కట్టుబడి హిందూ కోడ్ బిల్లు కు మద్దతు ఇవ్వకపోవడంతో తన పదవికి రాజీనామా చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు అంబేద్కర్ అని తెలియజేసారు.అంబేద్కర్ గొప్పతనాన్ని పొరుగు దేశాలు గుర్తించిన మనువాదులు గుర్తించక పోవడం దురదృష్టం అన్నారు. అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ రూపకర్త పైన చేసిన వ్యాఖ్యలను ఉపేక్షించ కూడదు అన్నారు.దేశ సార్వ భౌమత్వాన్ని, సమైక్యతను, లౌకిక వాదాన్ని అప్రతిష్ట పాలు చేసిన అమిత్ షా మీద దేశం ద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

## జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీల్లో జడ్పిహెచ్ఎస్ నల్లగుంట విద్యార్థిని ప్రతిభ


**గైడ్ టీచర్ ను విద్యార్థిని నీ అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మీ**



**ములుగు, డిసెంబర్ 19, తర్వాత వార్త :** ములుగు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీలో వెంకటాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ నల్లగుంట విద్యార్థిని కావ్య తన ప్రతిభను చాటుకున్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ గణితఫోరం ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ములుగు లో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీలు ఈనెల 18న నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో విజేతలుగా తెలుగు మీడియంలో పి. కావ్య నల్లగుంట విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించారు. టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన కావ్యను ములుగు డీఈవో జి పానిని ప్రశంసా పత్రం అందించి అభినందించారు. గైడ్ టీచరుగా వ్యవహరించిన శ్రీనివాసులు విద్యార్థిని కావ్యం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

## అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు

**పైడకుల అశోక్,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**
**అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ములుగు జిల్లా కాంగ్రెస్ రధసారధి పైడాకుల అశోక్..**
**రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వాక్యాలను తక్షణమే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్.**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హోం శాఖ మంత్రిని బర్త్ రఫ్ చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ మాట్లాడుతూ... రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటే మీ పార్టీకి మీకు మీ మంత్రి వర్గానికి దళితులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది,కానీ ఈనాడు అంబేద్కర్ అంటే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదు యావత్ భారత దేశ ప్రజల ఆకాంక్ష, ఆరాధ్య దైవం అని మీరు గుర్తు చేసుకోవాలన్నారు.నేడు భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను దేవుడులాగా అందరూ ఆరాధిస్తారని,మన భారతదేశ సంస్కృతి ఆంధ్రప్రదేశ్లో గోదావరిపై ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని నిర్మించి ఇప్పటికి అతనిని దేవుడులాగా ఆరాధిస్తున్నారు. ఇది మన భారతదేశ సంస్కృతి,అది మీరు మరిచి భారత దేశంలో ఒక్కడే అధాని, ఒక్కటే మతం, ఒక్కటే పార్టీ బీజేపీ అనే విధంగా, ఒక్కడే ప్రధాన మంత్రి మోడీ అని అయన జపం చేస్తూ పరిపాలనను పక్కకు పెట్టి కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మీరు చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకొని ఇదే పార్లమెంట్ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల సందర్శన

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

డైట్ చార్జీలను పెంచుతూ విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

గురుకుల పాఠశాలలకు 40 నికి పెంచిన ప్రభుత్వం

**ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** బూరుగుపేట గ్రామం, వెంకపూపూర్ మండలం.గురువారం తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులుశ్రీమతి.ద్సీ,,దనసరి.అనసూయ(సీతక్క)గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులుపైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు,, గురువారం వెంకటాపూర్(రామప్ప)మండలంలోని బూరుగుపేట గ్రామంలోని బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను సందర్శించిన యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గురుకు లాలకు డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడం జరిగింది. అలాగే,ఇవన్నీ విద్యార్థులకు వివరిస్తూ, గురుకుల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను పాఠశాల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏదైనా అభివృద్ధి కావాలంటే పైస్థాయికి చేరవేసి,ముందడుగు వేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే 10 వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అనుకున్న కళాశాలలో సీట్స్ ఇప్పిస్తామని కూడా వెల్లడించారు. అలాగే,మధ్యాన భోజనం సమయంలో విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటుచేసుకుని భోజనం రకాన్ని కూడా పరిశీలించారు. అనంతరం ప్రహరీగోడ మరియు అనేక ఇతర అంశాలపై చర్చచేసి, అవి కూడా పైస్థాయికి చేరుస్తూ,అభివృద్ధిపథంలో నడిపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా,, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిఅశ్విన్ రాథోడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం. సుమన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులుమామిడిశెట్టి. కోటి,జిల్లా యూత్ కార్యదర్శిప్రంజల్,జిల్లా యూత్ అధికార ప్రతినిధి నేపాల్ రావు,యూత్ జిల్లా కోశాధికారిఅన్వేష్, యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఉల్లేరావు శ్రావన్ కుమార్ యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల. వెంకటేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుపూసాల.పవన్,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల.రాజు పటేల్,వెంకటాపూర్ మండల యువజన నాయకులు ఖాజా,నాగరాజు మరియు జిల్లా,మండల యువజన మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు హాజరై విజయవంతం చేశారు.




## కొండాయి గుత్తి కోయగూడెం లో హెల్త్ క్యాంప్...

ఏటూరునాగారం రూరల్, డిసెంబర్19(ప్రభాత వార్త).



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు కొండాయి వైద్య అధికారి డా హెచ్ ప్రణీత్ కుమార్ కొండాయి గుత్తి కోయగూడెంలో హెల్త్ క్యాంపు మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేసి, 38 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో ముగ్గురికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చిన వారికి తగిన మందులు పంపిణీ చేశారు. గర్భిణీలను చెక్ చేసి ఆహారం, పరిశుభ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని చూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఆశాలు లక్ష్మి, జ్యోతి, భాగ్య లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్టాండ్ అగమాగ మేనా ?

..లక్షలువెచ్చించి లక్షనంగ వదీలి వేసె ..

సౌకర్యాలు లేక రోడ్లవెంబడి ప్రయణికులు

..ఆర్టిసి అధికారులు పట్టించుకున్నదాఖలాలేవి?



**తాడ్వాయి ప్రభాతవార్త డిశంబర్ 19** మండలకేంద్రమైన తాడ్వాయిలోని ఆర్టిసిబస్టాండు ఆగమాగంగా మారింది ప్రయణికులకోసం ప్రభుత్వం లక్షలను వెచ్చించి ఆర్టీసి ద్వారనిర్మించింది. ఈబస్టాండులో ప్రయణికులకు తాగు నీరులేదు బస్సులు దిగినప్రయణికులు తాగునీళ్లకోసం బస్టాండు వెంబడిగల హోటళ్ల వద్దకు వెల్లిదాహం తీర్చుకుంటున్నారు మరుగుదొడ్డిపై పెద్దచెట్టు పడింది. తలుపులను దొంగలు చోరిచేశారు. చేతిపంపు పనిచేయడం లేదు. ప్రయణికులు ఇబ్బందులు పడుతున్నామని మోత్తుకున్నా, పట్టించు కున్న నాదుడేకరువైనాడని వాపోతున్నారు. కోంట్రోలర్ ను నియమించలేదు. బస్టాండు కు బస్సులు రావడం,రోడ్డువెంబడి ప్రయణికులు, గంటలతరబడి మూట ముల్లె పట్టుకుని, పిల్లాపాపలతో నిలబడిఉంటున్నారు. ఆర్టీస అధికారుల నిర్లక్షం మూలంగ ప్రభుత్వం ప్రయణికులు కోసం లక్షలాది రూపా యలను వెచ్చించి నిర్మించిన బస్టాంటు ఆగమాగంగా మారిం దంటు న్నారు. ఇప్పటికైన ఆర్టిసి అధికారులు చర్యలుచేపట్టి బస్టాండును ప్రయణి కులకు దోహదపడేవిదంగా చూడాలని కోరుతున్నారు .మండలం పరిదిలోని గ్రామాలలో గలవందలాది మంది విద్యార్థులు, రైతులు మహిళలు ప్రతిరోజు మండలకేంద్రానికి వస్తారు. సౌకర్యాలు లేకఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

## ప్రధానమంత్రి మోడీకి చిత్తశుద్ధి ఉంటే అమిత్ షా ని వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

**ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** నిన్న పార్లమెంట్లో జరిగినటువంటి జెమిలి ఎన్నికల చర్చ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ గారు తెలిపారు..అంబేద్కర్ గారిని తలుచుకునే బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గంలో చోటైన లభిస్తుంది అనడం అమిత్ షా వ్యాఖ్యానించడం తీవ్రమైన తప్పని ఆ వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని పార్లమెంటు ఆవరణలో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహ పాదాలపై పడి క్షమాపణ అడగాలని కోకిల మహేష్ డిమాండ్ చేశారు. ..ఇప్పటివరకు నరేంద్ర మోడీ అంబేద్కర్ గారి గురించి వారి గొప్పతనం గురించి చెప్పడం కపట నాటకమని ఎప్పటికైనా బిజెపి పార్టీ మనవాద పార్టీ అని అందరూ దళితులు గమనించాలని కోకిల మహేష్ గారు అన్నారు... కేవలం దండలు వేసి చేతులు దులుపుకునే వారు తప్ప బిజెపి ప్రభుత్వానికి భారత రాజ్యాంగం పై భారత రాజ్యాంగ నిర్మాతపై ఏమాత్రం గౌరవం లేదని నిన్నటి పార్లమెంటు సాక్షిగా తేలిపోయిందని అన్నారు...అమిత్ షా ఈరోజు నువ్వు పదవి అనుభవిస్తున్నావంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈరోజు కేంద్ర ప్రభుత్వం లో బిజెపి పార్టీ అధికారంలో ఉండి పాలన చేస్తుందంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే ఖచ్చితంగా బుద్ధి చెప్తామని కోగిల మహేష్ హెచ్చరించారు.

# ములుగులో సీఎం కప్పు 2024 క్రీడలు

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు. ఇట్టి ఆదేశముల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. మరియు జిల్లా స్థాయిలో నిర్వహించవలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నాను. కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు టీఎస్ డబుల్ ఆర్ ఎస్ జాకారం లో ఈ తేదీల ప్రకారంగా హాజరయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించవలసిందిగా యువజన క్రీడల అధికారి తులా రవి ఆదేశించడం జరిగింది జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ వాలీబాల్ రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది 20. 12. 2024 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ మరియు వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నూకర్స్ నిర్వహించడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొనవలసిందిగా కోరనైనది ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి గారు ఒక ప్రకటనలో తెలిపినారు.

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది

....నెల్లికంటి సత్యం

**మునుగోడు,డిసెంబర్19,ప్రభాతవార్త:** పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశ స్వాతంత్రం కోసం,రాజ్యాంగ పరిరక్షణ,లౌకిక తత్వం, సమానత్వం కోసం అసమాన త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తు చేశారు. పార్టీ ఏర్పడి 100 వసంతాల సందర్భంగా నల్లగొండ పట్టణం లోని ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి వేల ఎకరాల భూమి పంచిన చరిత్ర సిపిఐదని అన్నారు.నిరుపేదలకు ఇల్లు,రేషన్‌కార్డులు,ఫించన్లు దక్కేవరకు సమరశీల పోరాటాలు సాగించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అములు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం,బొలగురి నరసింహ,తార్చారి వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,మాజి జెడ్పీటిసి గోస్కొండ లింగయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు,ఈదులకంటి కైలాస,దుబ్బ వెంకన్న,వనం వెంకన్న,ఉప్పునూతల రమేష్,కాగితం వెంకన్న, కృష్ణయ్య,జానీ,తదితరులు పాల్గొన్నారు.




# డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

2డిపో మేనేజర్ జ్యో త్స్న



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ఏటూర్ నాగారం మంగపేట తదితర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఎవరైనా ఏదైనా సమస్య ఉంటే నేడు జరిగే డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినచో పరిష్కార మార్గం చూపుతామని వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు అలాగే ప్రయాణికులు ఈ కార్యక్రమం ద్వారా సలహాలు సూచనలు తెలుపవచ్చని ఈ కార్యక్రమాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు

# ప్రాజెక్ట్ నగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని ప్రాజెక్ట్ నగర్ పేంతెకొస్తు చర్చిలో గురువారం తైదల ప్రవీణ్ కుమార్, తేలం నరసయ్య, నూకల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో చర్చిని శోభా యమానంగా అలంకరించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్, చెన్న కేశవరావు, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ సనప సమ్మయ్య, రాగం వెంకన్న పాల్గొని, క్రైస్తవ భక్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఏసు క్రీస్తుని సందేశం ఇచ్చారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు భజనలు గీతాలాపనలు చేశారు.అనంతరం గ్రామంలో ఉన్న నిరుపేదలైన వితంతువులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాణి, యోమియా,బోప్ప వెంకటేశు,జోయల్ ఈసం రమేష్, ఏసు పాదం, చంటి శ్రీను, క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించిన హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

## -ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ

*నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్‌ను అవహేళనగా మాట్లాడి బహుజన సమాజాన్ని అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ డిమాండ్ చేశారు. గురువారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర బిజెపి హోంమంత్రి అమిత్‌షా వైఖరిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది భారత సమాజంలోని అణగారిన వర్గాల బిడ్డగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్‌ని నిండు పార్లమెంట్లోల ఏకవచనంతో సంబోధిస్తూ అవహే ళనగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాట్లాడడం భారత రాజ్యాంగంపై ఆయనకు బిజెపికి ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థం అవుతుందని బిజెపి మనువాద సిద్ధాంతానికి ఇది మచ్చుతునుకులాగా కనపడుతుందని జనాభాలో అధిక శాతంగా ఉన్న దళితులు, గిరిజనులు బహుజనులు అణిచివేయబడాలని వారి ఉద్దేశమని నిరంతరం కష్టజీవులైన బహుజనులను దోచుకుంటూ అణిచివేసి అగ్రవర్ణ పాలన కొనసాగించాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కల యాకయ్య, బెజ్జంకి రాజేష్, పుట్టపాక సునీత, కనుబాల సతీష్, గడ్డం శ్రీను, గడ్డం నిర్మల, బంగారి సందీప్, ఎండి. ఖాజా, ప్రమీల, లావణ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణాభివృద్ధి ఎమ్మెల్యే దొంతి తోనే సాధ్యం

## -పెండెం రామానంద్

*నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితోనే పట్టణాభివృద్ధి సాధ్యం అవుతుందని కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణం 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి సహకారంతో టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా ఒక కోటి అరవై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద-సాంబయ్య, ఓర్సు అంజలి- అశోక్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతం కమలాకర్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడిజుట్టు చంద్రమౌళి, మహదేవుని జగదీష్, మహదేవుని రాజ్‌వీర్, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అంది అశోక్, అమీర్, కొలువుల శివ, అందె రంజిత్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ఇందిరమ్మ గృహ నిర్మాణం ఏర్పాటు చేయాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పథకంలో వికలాంగులకు ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక



ఎంపిడివో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ శైలజకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గురువారం ఆ సంఘం మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకాన్ని అమలు చేసేందుకు అర్హులైన వ్యక్తులను గుర్తించేందుకు సర్వే చేపట్టిందని ఈ సర్వేలో వికలాంగులను గుర్తించి వారికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ గృహాలను నిర్మించి చేయూతనివ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వాన్ని కోరారు. దీని కోసం జిల్లా కలెక్టర్ సత్యశారదకు వికలాంగులకు గృహాలు నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని ఎంపిడివో కార్యాలయం ద్వారా పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, జాటోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

*నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మంద సంజీవ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ పేర్కొన్నారు. గురువారం మంద సంజీవ అనారోగ్యం కారణాల వల్ల చికిత్స పొందుతూ మృతిచెందడంతో ఆయన ప్రార్థివ దేహాన్ని మండల కేంద్రానికి తీసుకురాగా ఆ మృతుని కుటుంబాన్ని ఎంసిపిఐయు నాయకులు పరామర్శించడంతో పాటు సంజీవకు ఘన నివాళి అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేవారు. అనంతరం రాజాసాహెబ్ మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎంసిపిఐయు పార్టీ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ సన్నిహిత అనుచరుల్లో ఒకరైనా మంద సంజీవ మృతిచెందడం బాధాకరమన్నారు. వీరి వెంట ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంగళ రాగసుధ, నాగెల్లి కొమురయ్య, దామ సాంబయ్య, మార్త నాగరాజు, బుడిమె సమ్మయ్య, తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

# మౌళిక వసతులు కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

*నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, పేర్కొన్నారు. గురువారం మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడిమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామాన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి వాటికి అనుగుణంగా అటు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ఇటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెల్పూరి జ్యోతి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, జిల్లా మునేందర్, చెంచు కుమారస్వామి, అజ్మీర తిరుపతి, నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపిటిసి ఏడాకుల రవీందర్,



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -మహేందర్‌రెడ్డి

*నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టియుటీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. గత పది రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమకి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటిచ్చిన ప్రకారం మినిమమ్ టైమ్ స్కేల్



ఇవ్వాలని, అందరిని రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని పలు అంశాలు సాధనకు ఏకశిలా పార్కు హనుమకొండ యందు ధర్నా చేస్తున్నందున నేడు భోజన విరామం సమయంలో మండలంలోని ఉపాధ్యాయులు పీఆర్‌టియు టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలుపడని జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ నల్లబెల్లి మండల ఎంఈవో వసంత, మేడపల్లి, కాంప్లెక్స్, హెచ్ఎం కృష్ణమూర్తి, రాష్ట్ర బాధ్యులు సతీష్‌కుమార్, బద్రీనాథం, నాగరాజు, రవీందర్, ఎన్‌వీ, రామ్‌నర్సయ్య, రామస్వామి, జిల్లా బాధ్యులు, సతీష్, బిక్షపతి, మండల కార్యదర్శి, వెంకటేశ్వర్లు, పీఎస్, హెచ్ఎంఎస్, ఉపాధ్యాయులు పాల్గొని ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.

# ఎస్సీ, ఏబీసీడీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ షమీం అక్తర్‌కు వినతి

*నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏ.బీ.సీ.డీ వర్గీకరణ కొరకు నిజనిర్ధారణ చేయడానికి రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నాయకత్వంలో సింగిల్ బెంచ్ ధర్మసనాన్ని ఏర్పాటు చేశారు. హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయంలో నిజ నిర్ధారణ చేయడానికి, ప్రజా సంఘాలు, విద్యావేత్తల ఉద్యోగుల యువకుల మహిళల అభిప్రాయం తెలుసుకోవడానికి ధర్మాసనం కలెక్టర్ కార్యాలయానికి విచ్చేయగా నర్సంపేటకు చెందిన మాల మహానాడు నాయకులు ఎస్సీ, ఏ,బీసీడీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ దళితులంతా కలిసి ఉండాలని రిజర్వేషన్లను కలిసి ఉపయోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరు అందిపుచ్చుకోవాలని ధర్మాసనానికి వినతిపత్రం ద్వారా రాజ్యాంగంలోని 341 నిబంధన ప్రకారం దళితులను విడదీయరాదని గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కొనసాగించాలని ఎస్సీ, ఏ,బీ,సీ,డీ వర్గీకరణను రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేయద్దని కోరారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూనమల్ల కమలాకర్, వరంగల్ జిల్లా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

*భీమదేవరపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దళిత సంఘ నాయకులు దగ్ధం చేశారు. గురువారం రోజున మండల దళిత నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా పై నిరసన ధర్నా చేపట్టి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అమర్యాదకు మాట్లాడి అవమానపరిచిన అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానపరిస్తే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్ , తూముల సదానందం చె ప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి ఎల్తూరి ప్రేమ్ రాజ్ తోరందూరు ఎల్లన్న, ఖండే సుధాకర్ మాడుగుల అశోక్ మాడుగుల ఈశ్వరయ్య అంబాల చక్రపాణి శంకర్ చిదురాల స్వరూప గాదపాక శారద చంద్రకళ తాళ్లపల్లి మధుకర్ పచ్చునూరి కరుణాకర్ ఎర్ర కార్తీక్ తదితరదళిత సంఘం నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు



# ఖబడ్దార్ గంగుల కమలాకర్ అవినీతి చరిత్ర నిదిరాజ్యాంగం తెలుకొని మాట్లాడు...

### ఎక్కడి నుండైనా పోటీ చేసే స్వేచ్ఛ హక్కు ఉంది..

### . విద్యార్థి దశ నుండి మంత్రి దాక ఎదిగిన చరిత్ర పొన్నంప్రభాకర్ గౌడ్ ది......

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసము పూటకో పార్టీ మారే వ్యక్తి గంగుల కమలాకర్ అని పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే స్థాయి కాదని అన్నారు. విద్యార్థి నాయకునిగా మొదలైనటువంటి రాజకీయ ప్రస్థావన ఒ పార్టీని నమ్ముకుని అంచలంచెలుగా ఎదుగుతూ కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో పార్లమెంట్ సభ్యుడుగా గెలుపొందారు అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అధికారం పార్టీలో ఉన్నా కూడా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతిలో పార్లమెంట్ లో పెప్పర్స్ ప్రే ని లెక్క చెయ్యకుండా తెలంగాణ వచ్చుడో చచ్చుడో అనే నినాదంతో పార్లమెంట్లో గళం విప్పి అధిష్టానొప్పించి స్వరాష్ట్ర తెలంగాణ రావడంలో కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని



అన్నారు పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ ప్రజల కోరిక మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి 19000 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నేడు హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదించి మంత్రి చేశారని రాష్ట్రంలోనే హుస్నాబాద్ సస్యశ్యామలం చేయడం కోసం కంకణం కట్టుకున్నారని గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెండింగ్ పనులను సంవత్సర కాలంలోనే నిధులు మంజూరు చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి వ్యక్తిని పట్టుకొని విమర్శించడం సరికాదని ఇంకోసారి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రానైట్ కోరీలలో నచ్చిన విధంగా పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వానికి చెల్లించే ఆదాయాన్నన్నీ గండి కొట్టే వ్యక్తి కమలాకర్ అని అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే హుస్నాబాద్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రైతులకు ఎంతో మేలు

### ట్రెంగ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య

*నడికూడ,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమో దించిన తెలంగాణ భూభారతి భూమి హక్కుల రికార్డు కొత్త ఆర్ ఓఆర్ చట్టం ద్వారా రైతులకు ఎం తగానో మేలు జరుగుతుందని తె లంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మురుపట్ల మల్ల య్య గురువారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు.కొత్త ఆర్ఓఆర్ చట్టం రైతుల చుట్టం అనే నినాదంతో భూ ధార్, గ్రామస్థాయిలోని రెవెన్యూ సే వలు, చట్టబద్ధ హక్కుల నమోదు, భూ సమస్యలకు శాశ్వత పరిష్కా రం, సాదా బైనామాల క్రమబద్ధీక రణ, పకడ్బందీగా మ్యుటేషన్, భూ రికార్డుల సవరణ, భూ హక్కుల క ల్పన ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొ న్నారు.తద్వారా భూ సమస్యలు తీరడంతో పాటు



వ్యవసాయ భూ ముల కాకుండా గ్రామకంఠం ఆబాది భూములకు కూడా చట్టబద్ధత క ల్పించి రుణాలు పొందే విధంగా చ ట్టాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక ఉద్యోగిని నియమించడం వల్ల మళ్లీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలు గుతో పండుగ వాతావరణం నెలకొ ననుందన్నారు.రెవెన్యూ శాఖ బ లోపేతమై ప్రజలకు ,రైతులకు సే వలు అందించే విధంగా అందు బా టులో ఉంటాయని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్టు ఉంటుందని ఆ యన పేర్కొన్నారు. తెలంగాణలో భూవివాదాలు లేకుండా వాటిని పరిష్కరించేందుకు ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం ద్వారా సామాన్య రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు సైతం కుల ,నివాస ,ఆదాయ ధ్రు వీ కరణలు త్వరగా అందించే విధంగా వీలు ఉంటుందని, ప్రతి చిన్న పనికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈ విధానం తీసుకురావడాన్ని గౌర విస్తున్నామని ఆయన తెలిపారు.

# అజంజాహి కార్మిక భవనం స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదు

### వరంగల్ మండల తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్

*ప్రభాత వార్త వరంగల్ క్రైమ్*

వరంగల్ నగరంలోని 70 ఏళ్ల చరిత్ర కలిగిన ఆజంజాహి మిల్లు కార్మిక భవనం వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. అట్టి భవనాన్ని ప్రముఖ వస్త్ర వ్యాపారి కబ్జా చేశాడని అందులో వాణిజ్య సముదాయం నిర్మించాలని భూమి పూజా కార్యక్రమాలను నిర్వహించగా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్వయంగా పాల్గొన్ని పూజలు నిర్వహించడం పై ఇటు ప్రజల్లోనూ పార్టీలకతీతంగా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం కార్మిక భవన స్థలాన్ని వరంగల్ తహసీల్దార్ పరిశీలించి కీలక ఆదేశాలు జారీ చేశారు.. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# వరంగల్ వార్త

# రాష్ట్ర స్థాయి పోటీలకు పాత్ ఫైండర్ విద్యార్థిని ఎంపిక

*నడికూడ,ప్రభాతవార్త*



సీఎం కప్ రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఐనవోలు పాత్ ఫైండర్ పాఠశాల విద్యార్థిని ఆర్ మధుప్రియ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభానుద్దీన్ బుధవారం తెలిపారు.ఈనెల 18 నుండి 21 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న సీఎం క బే స్బాల్ పోటీలలో ఆమె పాల్గొను న్నట్లు ఆయన తెలిపారు.సంద ర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సుభానుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, టి మహేందర్ , లక్ష్మిలు విద్యార్థిని మధుప్రియను అభినందించారు.

# సేవా దృక్పథాన్ని చాటుకున్న ఎస్ఐ

*నడికూడ,ప్రభాతవార్త*

సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన 49 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల ను ఐనవోలు ఎ స్సై పస్తం శ్రీనివా



స్,సిబ్బంది పంపిణీ చేసి సేవా దృ క్పథాన్ని చాటుకున్నారు. మండలం నుండి కబడ్డీ ,కోకో, వాలీబాల్ క్రీడ ల పోటీలకు విద్యార్థులు ఎంపిక కాగా బుధవారం ఎ స్సై, సిబ్బంది తమ సొంత ఖర్చులతో సుమారు రూ.20,0 00 వేల విలువ చేసే క్రీడా దుస్తులను విద్యార్థులకు పంపిణీ చే శారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బం ది ఉన్నారు

# దబ్బగుంటపల్లి పాఠశాలకు వాటర్ప్లాంట్ అందచేత

*బచ్చన్నపేట, డిసెంబరు19 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాల దబ్బగుంటపల్లికి మాడిశెట్టి ఉప్పలయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాడిశెట్టి సత్యనారాయణ రూ.20వేల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్ను అందచేశారు. ఈసందర్బంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్, ఉపాధ్యాయ బృందం గొట్టె కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత,మమత పాల్గొన్నారు.



# అనుచిత వ్యాఖ్యలకునిరసనగా అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

పార్లమెంటులో జరిగిన చర్చల్లో భాగంగా అమిత్‌షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి జనగామ బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధిచేసి పూలమాల వేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను బిజెపి కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటుందని, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి, అంబేద్కర్ పేరుకు బదులు దేవుణ్ణి స్మరిస్తే పుణ్యం వస్తుందని అమిత్‌షా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. అమిత్ షాను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి ఉపసంహరించాలి, లేదంటే ఈ నిరసనను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీ మిద్దెపాక సిద్దులు, ఎస్సి జిల్లా అధ్యక్షులు గనిపాక మహేందర్, మేడ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, రాజబోయిన లక్ష్మీనారాయణ, బడికె కృష్ణస్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ గాదెపాక రామచందర్, బొట్ల శ్రీనివాస్, దూడేల సిద్ధయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, నామాల శ్రీను, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, రఘు, కమలాకర్,ప్రవర్ధన్,బానోతు కిషన్,తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్‌పీల నిరసన

*జనగామ, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

జనగామ మున్సిపల్ ఆర్‌పీలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ (సీయుటీయు) జనగామ మున్సిపల్ అధ్యక్షురాలు డి.రేవతి ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఏవోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో మహిళలకు బ్యాంక్ రుణాలు, స్త్రీనిధి నుంచి రుణాలు ఇప్పించడం, రుణాలను సకాలంలో చెల్లించేలా చూడటం, మహిళల అభివృద్ధికి స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పించడం, వారికి లోన్లు ఇప్పించి తిరి సకాలంలో చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని, అలాగే హరితహారం, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఫీడ్ బ్యాక్ పనులు చేయడం. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకుచేర్చుతూ కీలకపాత్ర వహిస్తున్న ఆర్‌పీలకు కనీస వేతనం ఆరువేలుమాత్రమే ఇస్తూ కొత్తసర్వే పులుపెట్టి పనిభారం పెంచుతున్నారన్నారు. ఆర్‌పీలకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అందించాలని, అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, రెగ్యులర్‌గా వేతనాలు ఇస్తూ వీరి వ్యక్తిగత ఖాతాలో వేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌పీలకు ఒకేరకమైన డ్రెస్‌కోడ్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు, గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ఆర్‌పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చంచు విజేందర్, జనగామ మున్సిపల్ ఆర్‌పీలు వసంత, జ్యోతి, ఇందిర, సరిత, సమత, వాసవి తదితరులు పాల్గొన్నారు.



# టీజీబీగా మారనున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్

## -బ్యాంక్ మేనేజర్ గురుప్రీత్ సింగ్

*బచ్చన్నపేట, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

కేంద్ర నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇక నుంచి మారనుందని స్థానిక బ్యాంకు మేనేజర్ గురుప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి ఏపీజీవీ బ్యాంకు టీజీబీగా చెలామణి అవుతుందన్నారు. బ్యాంకుల మార్పులో భాగంగా ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు అన్ని బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని తెలిపారు. ఖాతాదారులు గమనించి ఈనెల 27వ తేదీలోపు అత్యవసర బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ మార్పు సమయంలో కలిగే అసౌకర్యానికి చింతించకుండా రేపటి మెరుగైన సేవలకోసం సహకరించాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనూష, క్యాషియర్‌లు పవన్‌కృష్ణ, ఆకాంక్ష సిబ్బంది పలువురు పాల్గొన్నారు.




# దుప్పట్లు పంపిణీ చేసిన రేసింగ్‌హాండ్స్ ఫౌండేషన్

*జనగామ టౌన్, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్, బస్టాండ్ పరిసరాలలో నివసిస్తున్న నిరాశ్రయులకు వృద్ధులకు రేసింగ్‌హాండ్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు గురువారం దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడమే ధ్యేయంగా ఈ ఫౌండేషన్ ముఖ్యలక్ష్యం తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఏనుగుల వెలంగిని, ఖాతపవన్ కళ్యాణ్, వికాస్ ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, శ్రీనివాస్, కిషోర్, ఆశిష్, విజయ్, యాకూబ్, రత్నకుమార్, సాయి, మల్లేష్, రాజు, ప్రదీప్, మురళి, మహేష్, రవీందర్, రోహిత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వేకు ప్రజలు సహకరించాలి

*తరిగొప్పుల, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీలలో ఒకటి అయిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా వాచ్యతండా గ్రామపంచాయతీలె స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ మోర నాగేశ్వరాచారి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇండ్ల కొరకై దరఖాస్తు చేసుకున్న ప్రజలు సర్వేకు సహకరించాలని, అర్హులైనవారికి ఇండ్లు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యలింగం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులైన బానోత్ భాష, భూక్యభాస్కర్, మూడవత్ వెంకటేష్, బానోత్ సుమన్, లావుడియా రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

*తరిగొప్పుల, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలపరిధిలోని స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలను డీఈవో రమేష్, జీసిడిఒ గౌసియాబేగం గురువారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల చదువుపై ఆరా తీసి విద్యపై సంబంధించిన విషయాలను తెలుసుకుని, దానిపై ప్రోత్సాహాన్ని అందించారు. పెరుగుతున్న చలితీవ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తదనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఎస్.ఒ సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సకాలంలో దుప్పట్లు పంపిణీ చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిర్దేశిత సమయంలో సర్వేను పూర్తిచేయాలి

## - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*బచ్చన్నపేట, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

నిర్దేశిత సమయంలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తిచేయాలి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌లు చేస్తోన్న సర్వేసరళిని పరిశీలిస్తూ క్రమబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. అదేవిధంగా తానే స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, సొంత స్థలం కలిగి ఉన్నారా..? నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా..? అని తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి సొంత ఇంటికలను నిజం చేసేందుకు గాను చేపట్టిన ఈ సర్వేను సజావుగా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సమయంలోగా ఈ సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినీలకు బొంకెట్ల పంపిణీ

*బచ్చన్నపేట, డిసెంబరు19 (ప్రభాతవార్త) :*

చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన బ్లాంకెట్లను మండలవిద్యాధికారి ఐ.వెంకటరెడ్డి, మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యాలయంలోని విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవాలని, అదేవిధంగా బాలికల విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గమనించి విద్యార్థులు రాబోయే కాలంలో మంచి పౌరులుగా ఎదిగి తమ కాళ్లపై తాము స్వశక్తితో నిలబడే విధంగా తయారు కావాలని వారు ఆకాంక్షించారు.

## కుట్టుమిషన్లు పంపిణి చేయాలని ఆర్డీవోకు మైనార్టీ మహిళల వినతి

*నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు పెండింగ్‌లో ఉన్న కుట్టుమిషన్లను అందించాలని కోరుతూ ఆర్డీవోకు పట్టణ మైనార్టీ మహిళలు



గురువారం వినతిపత్రం అందించారు. 2023 అక్టోబర్‌లో మైనార్టీ కార్పొరేషన్ ఆన్లైన్ ద్వారా 100 కుట్టు మిషన్లు నర్సంపేట నియోజకవర్గానికి లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగిందని కొందరికి కుట్టు మిషన్లు ఇచ్చి మరొకొందరికి ఎలక్షన్స్ కోడ్ తర్వాత ఇస్తామని కార్పొరేషన్ అధికారులు చెప్పారు. ఎలక్షన్ల తర్వాత ఎప్పుడు పోయి అడిగినా రేపు మాపు అని కాలయాపన చేస్తున్నారు. కాబట్టి మాకు జిల్లా కలెక్టర్ మైనార్టీ కార్పొరేషన్ అధికారులు, ఆర్డీవోలు కుట్టు మిషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి మహబూబ్‌పాషా, మైనార్టీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఎండి నహీముద్దీన్, మాజీ కోఆప్షన్ చందర్‌పాషా, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 36వ రోజు కొనసాగిన మహాన్నదానం

*నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో దేవాలయ సేవా చారిటబుల్



ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం వారు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహాన్నదాన కార్యక్రమంలో పలువురు దాతలు, భక్తులు, గురుస్వాములు, అయ్యప్ప మాలాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సఖి సేవలపై మహిళలకు అవగాహన

*ఖానాపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి సఖి సేవలపై గురువారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వార బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కలిక, వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు, చట్లా గురించి ముఖ్యంగా గృహహింస చట్టం బాల్య వివాహాల నిరోధన చట్టం, పోస్కో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శోభారాణి, కేసు వర్కర్ తిరుమల, వీవోఏ మంజుల, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ఎంజెపి గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

*ఖానాపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఖానాపురం ఎంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్‌లు అన్నారు. ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ అనుమతితో గత ఆదివారం రోజున మహాత్మజ్యోతిరావుపేల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు, వారి యొక్క తల్లిదండ్రులను ఔటింగ్ వెళ్లి అరగంట లేటు వచ్చినందుకు ప్రిన్సిపాల్ ఆగ్రహానికి గురై అభం శుభం తెలియని ఆ విద్యార్థులను, తల్లిదండ్రులను స్కూల్ గేటు ముందు సుమారు రెండున్నర గంటల సమయం వేచి ఉండే పరిస్థితి నెలకొంది. ఇట్టి విషయంపై పోలీస్ అధికారులు చర్యలు చేపట్టిన ప్రిన్సిపాల్ స్పందించకపోవడం సరికా దన్నారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే తొలగించి న్యాయం చేయాలని వారు కోరరు.

## గీత కార్మికుడిని పరామర్శించిన పిసిసి మెంబర్

*నెక్కొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన తాళ్లపల్లి చెన్నకేశవులు ప్రమాదవశాత్తు తాడిచెట్టు



పైనుండి పడిన గీత కార్మికునికి వరంగల్ సత్య హాస్పిటల్‌లో పిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెసన అధ్యక్షులు పెండెం హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ పొలిశెట్టి బానుప్రకాష్ పాల్గొన్నారు.

## మాలమహానాడు నేతల అరెస్టు

*చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మాలమహానాడు నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. మాలమహానాడు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మాలమహానాడు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పత్రి కుమారస్వామి, నర్సంపేట మండల అధ్యక్షులు యశోద నర్సింగులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతియుతంగా కార్యక్రమాలు చేపడితే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయపరమైన హక్కులు డిమాండ్ల సాధనకు తాము ముందుంటామని ఇలాంటి అరెస్టులతో భయపడేది లేదన్నారు.




## ప్రజలకు అందుబాటులో బ్యాంకు సేవలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో సేవలు ఉన్నాయని నర్సంపేట ఎస్బీఐ ఏసీబీ బ్రాంచ్ మేనేజర్ కోరె రమేష్ అన్నారు. అన్నదాత మహోత్సవాలలో భాగంగా మండలంలోని లింగాపురం గ్రామంలో రైతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎస్‌బిఐ బ్యాంకు వారు ప్రజలకు అందించే సేవలైన క్రాఫ్ లోన్స్, మార్టిగేజ్‌లోన్స్ కిసాన్‌రిన్ సమృద్ధి, ఆగ్రి ఎంటర్‌ప్రైజ్ లోన్స్ తదితర లోన్స్ తీసుకువచ్చి రైతులు వ్యవసాయ ఉప్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడిని వినియోగించుకోవాలన్నారు. అందులో భాగంగా రైతులకు సన్మానం చేశారు. లింగారం గ్రామ రైతులు, బ్యాంకు రైతులకు సన్మానం చేయడం జరిగింది. లింగాపురం గ్రామ రైతులు బ్యాంక్ మేనేజర్ రమేష్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్‌ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ఫీల్డ్ అఫీసర్ రాజేందర్, సంతోష్, కరుణాకర్, గ్రామ రైతులు, రాజబోయిన దూడయ్య, ఎలుగోయ అశోక్, పోతు శంకర్, గోపతి కుమారస్వామి, కొమురయ్య, ఎల్లయ్య, భూషనబోయిన ఐలయ్య, తాడెం శంకర్, మామిండ్ల సాంబయ్య, మైదం ఎల్లయ్య, నరిగే రాజు, మొగిళి రాజబోయిన కుమారస్వామి, ఒదేలు, లక్ష్మయ్య, ఐలయ్య, నిబ్బబోయిన రాజు, తప్పెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో బిజెపి బూత్ కమిటీ ఎన్నిక

*చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బిజెపి బూత్ కమిటీ ఎన్నిక చేపట్టారు. ఈ మేరకు ముఖ్య అతిథిగా ఎలక్షన్ ఇంచార్జి తడక అశోక్ మండల అధ్యక్షుడు దుంకదువ్వ రంజిత్, మండల మాజీ అధ్యక్షుడు శేఖర్



హాజరయ్యారు. అలాగే బూత్ అధ్యక్షునిగా వీరమల్ల మహేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపికి రోజు రోజుకు ప్రజాదారణ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో సైతం బూత్ కమిటీల ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. అలాగే కార్యకర్తలు ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దామెరుప్పుల శ్రీను, కొనుకటి నవీన్, బిజెవైఎం సోషల్ మీడియా కన్వీనర్ కీసరి సాంబరాజు, చిన్న శ్రీను, దామెరుప్పుల రాజ్‌కుమార్, నాగపూరి రాంబాబు, చింతల రజిత, గుంటి కుమారస్వామి, నరేంద్ర రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. ఈ సందంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఉండటానికి నివాసం, గూడులేని ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి ఐలయ్య, నిలుగొండ సూరయ్య, చాపల మధు, పెంతల రాజు, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్, పెద్ది చంద్రయ్య, చెవ్వ యాదగిరి, చెవ్వ మల్లయ్య, చెట్టి రవి, గుంటి రాజేశేఖర్, కూస కుమారస్వామి, కూస రాజు, కొత్తపల్లి వెంకటేష్, కేశపాక ఎల్లయ్య, యాకయ్య, ఎలీషా, కొమ్మాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# అర్చకుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త

ధూప, దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతబాదు వాసుదేవశర్మ కోరారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకు లకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ, ప్రతి నెల 25 వేల వేతనం అంద జేయాలని, 10 వేల రూపాయలను ధూప దీప నైవేద్యంకు కేటాయిం చాలని కోరారు. తెలంగాణ అర్చక వెల్ఫేర్ ఫండ్ సదుపాయాలను అర్చకులకు వర్తింపజేయాలని, తెలంగాణాలోని పుణ్యక్షేత్రాలలో అర్చక కుటుంబాలకు ఉచిత శ్రీఘ్రదర్శన భాగ్యంను కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గల అర్చకులకు ఆరోగ్య భద్రత కొరకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, రాజకీయ వేదింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ద్వారా అర్చకులకు ఉచిత భీమా సదుపాయం కల్పించా లని, తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో అర్చక భవనాలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటరమణాచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నంది శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కర్నె శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటియుసి ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని మేనేజర్ రామ్ భరోస్ మహతో డిప్యూటీ జీఎంగా ప్రమోషన్‌పై వెళుతున్న సందర్భంగా ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏఐటియుసి గుర్తింపు పత్రం పొందిన అనంతరం ఫిట్ కమిటీని ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ సప్ప క్రిష్ణమూర్తి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ రాజన్న, అడిషినల్ ఫిట్ సెక్రటరీ గోవర్ధన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు రాంబాబు, గణేష్, నాయకులు సిద్దయ్య, హనుమంతు, రాంబాబు, కనకయ్య, మదుకర్, శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ సభ్యులు నవీన్, చంద్రయ్య, శ్రీనివాస్, మైన్స్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, ధర్మరాజు, సురేష్, అశోక్, నాయకులు జగన్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డే సందర్భంగా ముగ్గుల పోటీలు

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



సింగరేణి డే సందర్భంగా భూపాలపల్లి ఏరియాలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మహిళలకు ముగ్గుల పోటీలు, దీపాలంకరణ పోటీలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంకు జడ్జీలుగా రమణీ వెంకట్రామిరెడ్డి, మాదవి ప్రసాద్, హెచ్ఎం శ్రీమతి, సిహెచ్ రూన్సిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహ రించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 23న జరిగే సింగరేణి వేడుకల్లో భాగంగా బహుమతులను అందజేయటం జరుగు తుందని పర్సనల్ మేనేజర్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం గుండు రాజు, రాజ్యలక్ష్మి శ్రీనివాస్, సేవా కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:** ఈ నెల 23 నుంచి 3 రోజులపాటు 43వ ఏబీవీపి రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయి.దీనికి సంబందించిన గోడ పత్రికను చింతపల్లి మండల కేంద్రంలోని అలుకా జైహింద్‌రెడ్డి జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఏబివిపి నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచద్,సన్నాయిల మహేష్ ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది ఏబీవీపి యొక్క 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్23,24,25 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సభల్లో తెలంగాణలో నెలకొన్నటువంటి విద్యారంగ ,నిరుద్యోగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున సభలకు విద్యార్థులు ,మేదావులు,నిరుద్యోగులు విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉమా మహేష్,శ్రీకాంత్,హరీష్,అరుణ్,అఖిల, శివాని,కళ్యాణి,తదిరులు పాల్గొన్నారు.

# మునుగోడులో మాల మహానాడు నాయకులు అరెస్టు

...అక్రమ అరెస్టులను ఖండించిన మాలమహానాడు నేతలు

**మునుగోడు,డిసెంబర్19,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ గురువారం రోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా అసెంబ్లీకి వెళ్లకుండా మునుగోడు మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో ముచ్చపోతుల నరసింహ, ముచ్చపోతుల శ్రీనివాస్,పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు,నీరుడు రాజా రాములు,బొల్లు శ్రీను,బొల్లు రామలింగయ్యలు ఉన్నారు.



# ఈనెల 20న డయల్ యువర్ డిపో మేనేజర్

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త

ఈనెల 20న డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ ఆమంచ ఇందు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి డిపో పరిధిలో గల వివిధ మండలాల ప్రజలు, విద్యార్థులు 9959226707 నెంబర్‌కు డయల్ చేసి వారి సమస్యలను వివరించాలని కోరారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రేస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుల వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గత 12 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగుల దీక్షకు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో గత కొంత కాలంగా పనిచేస్తున్న వారి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. 18 సంవత్సరాల నుండి విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగరం సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీష్, ఉద్యోగులు తోకల వేణు, ఎండి చాంద్‌పాషు, కే రాజయ్య, సిహెచ్ సునిత, చంద్రకళ, నరేష్, నిర్మల, శ్రీనివాస్, తిరుపతి, ప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాపై కేసు నమోదు చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమితాషా చిత్రపటలను దహనం చేశారు. భారత రాజ్యాంగ పరిధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటా అని చెప్పి ఈరోజు ప్రపంచం మేధావిని అవమానపరచడం సిగ్గుచేటు అన్నారు. అమిత్‌షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు మంద నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయు అధ్యక్షులు దూడపాక నరేందర్, నాయకులు అజయ్, రవి, కిరణ్, సాయి, వెంకటేష్, చంటి, శివ, చరణ్ పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా లోని ఏరియా స్టోర్ వద్ద గురువారం సిఐటియు పిలుపు మేరకు సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 22 ప్రకారం కోలిండియా మాదిరిగా కనీస వేతనం 24 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికు లకు కనీస వేతనాలను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో నాయకులు రమేష్, ఐలయ్య, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

# ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:

చింతపల్లి మండల ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని గురువారం మండల కేంద్రం లోని అలుకా జైహింద్‌రెడ్డి జూనియర్ కళాశాల ఎం ఎస్ఎఫ్ దేవరకొండ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా కె.రమేష్, ఉపాధ్యక్షులుగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సంపత్‌కుమార్, కార్యదర్శిగా పి.శివమణి, ప్రధాన కార్యదర్శిగా వింజమూరి శివమణి,మహిళా మండల అధ్యక్షురాలిగా అంకూరి అఖిల,ప్రధాన కార్యదర్శిగా మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చెన్నయ్య,నల్లగొండ జిల్లా సమాచార హక్కు కార్యదర్శి వెంకటేశ్వర్లు,నల్ల సురేష్,నల్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్**

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సిఎం కప్ క్రీడాలను జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారిలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్య, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతాయన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీంగా కలసి పనిచేయడం చాలా ముఖ్యమని అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు ఆలోచనా విధానాన్ని మెరుగు పరుస్తాయని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దిస్తాయని అన్నారు. గ్రామ, మండలస్థాయిలో గెలిచి జిల్లాస్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం మండలస్థాయి కబడ్డి, వాలీబాల్ విభాగంలో



ఫైనల్‌కు చేరిన జట్లును కలెక్టర్ ప్రసంశించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఈవో రవీందర్‌రెడ్డి, జిల్లా క్రీడల అదికారిణి జ్యోతి, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, పిఈటిలు సహెం, శంకర్‌నాయక్, పద్మావతి, ఐలయ్య, సునిత, క్రీడాకారులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్19,ప్రభాతవార్త:



గత 18సంవత్సరాలుగా విద్యాశాఖలో సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత కొన్నిరోజులుగా ఉద్యోగుల జెఏసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి పే స్కేల్ అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని ఈ విషయంపై ప్రభుత్వం త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. రాబోయే నాలుగు నెలల్లో పదోవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నాయని సెలబస్ పూర్తికాలేదని సమ్మె ఇదే విధంగా కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు అందకారంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ వారు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర పద్మాకర్‌రెడ్డి, న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో కదం‌దొక్కిన ఏఎన్ఎంలు

**-ప్రాణాలు లెక్కచేయకుండా ప్రాణాలు పోసిన ఏఎన్ఎంలు**

**-సెకండ్ ఏఎన్ఎంలు రెగ్యులర్ చేయాలి**

**-జిల్లా అధ్యక్షురాలు జ్యోతి**

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త:



కరోనా సమయంలో సెకండ్ ఏఎన్ఎంలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేకమందికి ప్రాణాలు పోశారని వైద్య ఆరోగ్య సంఘాల నాయకులు అన్నారు. కాంట్రాక్ట్ ప్రతిపాదికన విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంల వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపులో భాగంగా గురువారం 48గంటల నిరసన కార్యక్రమాన్ని తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, సబ్‌యూనిట్ ఆఫీసర్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల జెఏసి జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్‌లు సంఘీభావం ప్రకటించారు. అనంతరం వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి సేవలు చేస్తూ కొంతమంది రిటైర్‌మెంట్‌కు దగ్గర్లో ఉన్నారని ఇప్పుడు ఎలా పరీక్షలు వ్రాస్తారన్నారు. హైద్రాబాద్‌లోని సంబందిత శాఖకు చెందిన కమిషనర్‌లను కలిసిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా సంబందిత మంత్రిని కలిసినా ఎటువంటి ఉపయోగం లేదని మరుసటి రోజు పిలిచి మమ్ములను బేదిరింపులకు గురిచేసేలా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మేము ప్రాణాలు రక్షించేవారమని రాతపరీక్ష పోటీల్లో నెగ్గలేమన్నారు. చదువులు మాని కొన్ని సంవత్సరాలు అవుతుందని ఇప్పుడు పరీక్షలు పెడుతామనడం సరైంది కాదన్నారు. నేడు వైద్యశాఖలో రాష్ట్రస్థాయి అవార్డులు తీసుకుంటుందంటే దానికి కారణం మేమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమపై ఆలోచన చేసి వెంటనే రెగ్యులర్ చేయాలని వారు కోరారు. అనంతరం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి, నుర్జహాన్, ఉమ, అశ్విని, సుమలత, శ్యామల, వనిత, పార్వతి, సమ్మక్క, స్నేహలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మరిపెడ,డిసెంబర్19,ప్రభాతవార్త:



మండల శివారు కేంద్రంలో ఉన్న మదర్సా అరేబియా ఇమ్దాదుల్ ఉలుమ్( బాలుర ఉర్దు పాఠశాల)లో గురువారం నన్నే సాబ్, గౌసియాబేగం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-కేకే బ్రదర్స్ అండ్ కేకే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే బ్రదర్స్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మసీదు మదర్సాలలో క్యాలెండర్స్ మా సంస్థ ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్స ప్రిన్సిపల్ బది ఉజ్జమా నోమని, వసీం, అఫ్జల్, రజబ్‌అలీ, సయ్యద్ లతీఫ్, మక్సూద్, ఖాజీం, యాకుబ్‌పాషా, హబీబుద్దిన్, సయ్యద్ సర్వర్, గౌస్ మత పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

**-గుగులోతు వెంకట్‌నాయక్**

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించినట్లు టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యే, జిల్లాపార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు స్థానిక గిరిజప్రసాద్ నగర్‌లో 15వ వార్డు ఇంచార్జ్ సంపంగి రామచంద్రుతో కలసి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించామన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, అశోక్, దుర్గేష్, కుమార్, లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా రాజీనామ చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్19,ప్రభాతవార్త: పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామ



చేయాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయా సంఘాల నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నిండుసభలో అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. ప్రపంచమంతా అంబేద్కర్‌ను గౌరవిస్తున్నారని దేశంలోని అన్ని మతాలు, వర్గాల శ్రేయస్సు కోసం రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమానాయక్, దుడ్డెల రామ్మూర్తి, కామ సంజీవరావు, మంగలంపల్లి కన్న, కిషన్‌నాయక్, గోపి, ఏకాంతం, ఐలయ్య, వెంకన్న, కిషన్, మంద శశి, శివవర్మనాయక్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్‌లో భాష్పవాయువు ప్రయోగం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో మాక్ డ్రిల్‌లో భాగంగా గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం కొత్త పరేడ్ గ్రౌండ్‌లో వజ్ర వాహనంతో టియర్ స్మోక్ గ్యాస్ గ్రెనేడ్ ప్రయోగించారు. అవాంచనీయ సంఘటనలు, గొడవలు, ధర్నాలు నిర్వహించినప్పుడు శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్ వారు ఎలా విధులు నిర్వహించాలి, గుంపును ఎలా చెదరగొట్టాలి అనే అంశంపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా శాంతియుతమైన జిల్లా అని, జిల్లాలోని ప్రజలందరు కలసిమెలసి జీవిస్తారన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, ఆర్.ఐలు అనిల్, సోములు, ఎస్.బి సిఐ చంద్రమౌళి, టాస్క్‌ఫోర్స్ సిఐ హతిరాం, ఎస్.ఐ తహెర్‌బాబా, బెల్ ఆఫ్ ఆర్మ్స్ సిబ్బంది పాల్గొన్నారు.




## కల్లుగీత కార్మికుల సభ్యత్వ నమోదు

**-ఎక్సైజ్ ఎస్సై ఎం.రవళి**

చిన్నగూడూరు,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని జయ్యారం గ్రామంలో గురువారం కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గునిగంటి వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కొరకు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై ఎం.రవళి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాటిచెట్టు ఎక్కిన వారికే సభ్యత్వం వస్తుందని తెలిపారు. కల్లు గీసే ప్రతి గౌడ్ తప్పనిసరిగా సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్న 68మందిలో 44మంది హాజరైనట్లు తెలిపారు. మిగిలినవారు మరల ధరఖాస్తు చేసుకుంటే పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట ఎక్సైజ్ సిబ్బంది ఎం.డి రబ్బాని, జి.శ్రీనివాస్, జి.సంపత్, ఈ.ఈశ్వర్, గౌడ సంఘం సభ్యులు నున్న రవి, వీరన్న, డాక్టర్ వెంకన్న, గౌడ కులస్థులు పాల్గొన్నారు.

## ఎస్సిల ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలి

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సిల ఎ,బి,సి,డి వర్గీకరణ అమలు చేసే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య కోరారు. గురువారం హన్మకొండకు వచ్చిన జస్టిస్ షమీమ్ అక్తార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ అయ్యే వరకు ఉద్యోగాల నియామకాలు చేపట్టరాదన్నారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య, ఉద్యోగ రంగాలలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సిలకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని స్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు, నర్సరీలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం లాక్కున్న భూములను తిరిగి అప్పగించాలని కోరారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధ, సుధారాణి, ఎలేందర్, సమ్మయ్యయ, ఎల్లయ్య, కనకయ్య పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-రవాణాశాఖ మంత్రికి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,డిసెంబర్19,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూట్-1 మహబూబాబాద్ నుండి బోడగుట్టతండా మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్త,పాత ఇర్సులాపురం, రామగుండాల, జగత్రావుపేట, కంబాలపల్లి, నారాయణపురం, రూట్-2 మహబూబాబాద్ నుండి కంబాలపల్లి, గురిమెళ్ల, వినోభనగరం, గౌరారం, బాలాజిపేట, పెత్తళ్లగడ్డ, బయ్యారం, రూట్-3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి, కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి, కస్తూరి నగరం గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా నామలపాడులో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని వారిని చూడడానికి వచ్చే వారి తల్లిదండ్రులు బస్సులు ఆగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసికి చెందిన ప్రతి ఒక్క బస్సు అక్కడ స్టాప్ చేయాలని కోరారు. స్పందించిన మంత్రి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఇబ్బందిపడకుండా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.

## ఎస్సీ జనాభ దామాషా ప్రకారం వర్గీకరించాలి

నెల్లికుదురు(దంతాలపల్లి),డిసెంబర్ 19,ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్గీకరణ ఏకసభ్య కమీషన్ గురువారం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో డా.షమీం అత్తర్ ఆధ్వర్యంలో అద్యాయన కోసం చేపట్టిన కమీషన్‌కు వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షులు సోమారపు లింగయ్య,ప్రధాన కార్యదర్శి మదు,వెంకన్న, బార్గవ్,జిల్లా నాయకులు చాగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్19,ప్రభాతవార్త:

అనేక సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి పే స్కేల్ ప్రకటించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సంఘం ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డితో కలసి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైందని వారికి ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు రెగ్యులర్ చేయాలని కోరారు. ఆయా కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం మెడికల్ రియంబర్స్‌మెంట్, హెల్త్‌కార్డు సౌకర్యం, పదవి విరమణ సమయంలో పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వలసకాలం నాటి వెట్టిచాకిరి విధానాన్ని అనుసరించడం సరికాదన్నారు. ఇటీవల మరణించిన హైమావతి కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి పునాది పదవతరగతి

మరిపెడ,డిసెంబర్19,ప్రభాతవార్త:



విద్యార్థిని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే పదొవతరగతి అతి కీలకమైందని కొండం సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాద్యాయులు భాస్కర్ ఆధ్వవర్యంలో పాఠశాల పూర్వవిద్యార్థి కొండం సత్యనారాయణ పదొవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటిరీయల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదొవతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు భయాన్ని వీడి ఇష్టంతో చదువాలన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధనకై నిరంతరం కృషిచేయాలన్నారు. ఈ యేడాది పదొవతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాద్యాయ బృందం సత్యనారాయణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకటేష్, వీరేందర్, నవీన్, రమేష్, ప్రసాద్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణి

చిన్నగూడూరు,డిసెంబర్19,ప్రభాతవార్త



మండలంలో ఇటీవల జరిగిన మండలస్థాయి సిఎం కప్ క్రీడల్లో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు క్రీడాకారులకు దుస్తులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనవర్చి పాఠశాలకు, మండలానికి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరి కృష్ణారెడ్డి, పట్ల కిరణ్, జక్కి నాగేశ్వర్, ఉపాద్యాయులు సునిత, యాకుబ్‌పాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిలిపివేత


తొర్రూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త



తొర్రూరు పిఏసిఎస్ పరిధిలో నాంచారిమదూరులోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంను కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరిధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినందున గురువారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహాకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....నాంచారిమదూరు కొనుగోలు కేంద్రంలో 60మంది రైతుల నుండి 5460 భస్తాలను కొనుగోలు చేయడంతో పాటు,మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతోపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్‌ల నమోదు చేయడం జరిగిందన్నారు.కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహాకరించిన డిసిఓ,డిసిఎస్ఓ,డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహాకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

కురవి,డిసెంబర్19,ప్రభాతవార్త:



డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ సహకారంతో మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన గజ్జెల్లి శ్రీనివాస్‌కు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా గురువారం కురవి మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, బండి మల్లయ్య, దయ్యాల శ్రీధర్, కందాల భీష్మాచారి, ఇస్లావత్ రమేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహాత్య

**-ఎస్సై రమేష్‌బాబు**

నెల్లికుదురు,డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో ఉరివేసుకుని యువకుడు మృతి చెందినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.గురువారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని నర్సింహులగూడెం గ్రామా నికి చెందిన సిద్దబోయిన క్రిష్ణ (45) గత 5సంవత్సరాలుగా కడుపునొప్పితో బాదపడ్తున్న క్రమంలో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్న అనంతరం రాత్రి సమయంలో కడుపునొప్పి భరించలేక ఇంటిముందు ఉన్న రేఖుల షెడ్‌లో ఉరివేసుకుని ఆత్మహాత్య చేసుకున్నట్లు మృతుని బార్య ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## షెడ్యుల్ కులాల వర్గీకరణకువ్యతిరేఖంగా వినతి

**- జాతీయ మాలమహానాడు**

నెల్లికుదురు,డిసెంబర్ 19, ప్రభాతవార్త



షెడ్యుల్ కులాల వర్గీకరణకు వ్యతిరేఖంగా జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేసినట్లు మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...షెడ్యుల్ కులాల విచారణ కమీషన్ గౌరవ డా.జస్టిస్ షమీమ్ ఆక్తర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకసభ్య కమీషన్ షెడ్యుల్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యాయనం బహిరంగా విచారణ హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో పాల్గొని వ్యతిరేఖంగా వినతి పత్రాలు అందచేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్,రాకేష్,నెల్లికుదురు మండల అద్యక్షులు కారం ప్రశాంత్‌తోపాటు ఉమ్మడి జిల్లాల మాలలు పాల్గొన్నారు.

## అమీత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

నర్సింహులపేట,డిసెంబర్ 19,ప్రభాతవార్త




బిజేపి కేంద్రమంత్రి పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను చులకనగా మాట్లాడుతూ అవమానపర్చినందుకు నిరసనగా మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్ మాట్లాడుతూ...అంబేద్కర్‌ను అవమానపర్చినట్టి,భారత రాజ్యాంగాన్ని అవమానపరిస్తే దేశప్రజలను అవమానపర్చినట్లే అన్నారు.నేడు అమీత్‌షా పార్లమెంట్‌లో ఉన్నాడంటే అది అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే అనేది మర్చిపోయారన్నారు.రాజ్యాంగ మార్పుపు బిజేపి కుట్రచేస్తుందన్నారు.అంబేద్కర్‌ను అవమానపర్చిన అమీత్‌షా తన పదవికి రాజీనామ చేసి దేశప్రజలకు బహిరంగ క్షమాపన చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్,జాటోతు సురేష్,పరుశరాములు, చందులాల్,కిషన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ఎమ్మెల్యే నోట గూడూరు మాట

## ఏజెన్సీ గ్రామాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

### సాగు భూములకు పట్టాలు, విద్యుత్‌లైన్స్‌కు వినతి

### సీతానాగారంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండలంలోని ఏజెన్సీ గ్రామాల సమస్యలపై మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ గురువారం అసెంబ్లీలో తన గళం వినిపించారు. అపరిష్కృతంగా ఉన్న సాగు భూములకు పట్టాల వ్యవహారం, విద్యుత్ లైన్ల ఏర్పాటుపై అటవీశాఖ అభ్యంతరాల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని మట్టెవాడ, నేలవంచ, కొంగరగిద్ద గ్రామాల శివారుల్లో గత నలభైయేళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన ఆదివాసీ బిడ్డలు తమ పొలాలకు విద్యుత్ సౌకర్యం కొరకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరుకు నోచుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే శాసనసభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్య పరిష్కారం దిశగా అటు విద్యుత్ ఇటు అటవీశాఖల అధికారులు నాలుగేళ్లుగా ప్రయత్నించలేకపోతున్నారని, విద్యుత్ లైన్స్ మంజూరు కోసం పరివేష్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అటవీశాఖ వారు చెపుతుండగా ఆ యాప్ గురించి తమకు తెలియదని విద్యుత్‌శాఖ వారు అంటున్నారని, ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా



మండలంలోని మరో ఏజెన్సీ గ్రామమైన సీతానాగారం శివారులో గత ఐదు దశాబ్దాలుగా 1360 ఎకరాలకు పట్టాలు జారీ చేసే విషయంలో నెలకొని ఉన్న సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అసెంబ్లీ ద్వారా రెవెన్యూశాఖ మంత్రికి విజ్ఞప్తి చేసారు. కాగా తమ గ్రామ సమస్య గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కృతజ్ఞతలు తెలుపుతు ఆ గ్రామానికి చెందిన నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనేక సంవత్సరాలుగా తాము కాస్తు చేస్తున్న భూములకు తమ పేర పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యపై ఎమ్మెల్యే దృష్టి సారించి శాసనసభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మారం కిషన్‌రెడ్డి, వాసం సునీల్, రాంచందర్‌రెడ్డి, వాగ్యానాయక్, ఆకుల వెంకన్న, రాజిరెడ్డి, యాదవరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## 5న ఏఐసిటియు రాష్ట్ర జనరల్‌బాడీ సమావేశం

*కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కేసముద్రంలో వచ్చే నెల 5న ఏఐసిటియు రాష్ట్ర జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న తెలిపారు. అసంఘటిత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న పట్టింపులేని ధోరణిపై అదేవిధంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతూ భవిష్యత్ పోరాటాల కార్యచరణను ఈ జనరల్‌బాడీ సమావేశాల్లో రూపొందించడం జరుగుతుందన్నారు. అందువల్ల కార్మిక సోదరులు పెద్దెత్తున ఈ సభలకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జనరల్‌బాడీ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను గురువారం మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, దారావత్ వీరన్న, జి సాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, యాకయ్య, లక్ష్మణ్, వీరస్వామి, బిల్యా, మీరాసాబ్, ఉపేందర్, వెంకన్న, దేవా పాల్గొన్నారు.

## మన్యంలో బట్టలు పంపిణి చేసిన పిడిఎస్ఎస్

*కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో నిరుపేదలకు కేసముద్రం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ సహాయమందించినట్లు ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్, విజయలు తెలిపారు. మన్యంలో మహోమనుడు అనే కార్యక్రమంలో భాగంగా రెండు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా అటవీప్రాంతంలోని మారుమూల గ్రామాల నిరుపేద ప్రజలకు బట్టలు, దుప్పట్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ అందజేయడం జరుగుతున్నదని, అదే క్రమంలో గురువారం కూడా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అడ్డతీగల, రంపచోడవరం, గోడ్డడ, లోతువారివీధి, రాజుపాలెం, చేనేపాకులు, గుండోలు, బొడ్డంక గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజలకు దుప్పట్లు, టీషర్టులు, బట్టలను అందజేయడం జరిగిందని తెలిపారు. పలు అంశాలపై వారిని చైతన్య పరచడం జరిగిందన్నారు. పెద్దడ యోహాన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రమేష్, సురేష్, రవీందర్, శైలేష్, అరవింద్, జయరాజ్, సామెల్, కిరణ్, బాలకృష్ణ, సాగర్, దివ్య, జాన్, జయశ్రీ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



## సిఎం కప్ హాకీ ఎంపిక పోటీలు

*కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



సిఎం కప్ జిల్లాస్థాయి హాకీ పోటీలకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంపిడిఓ క్రాంతి ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ సిఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన క్రీడా యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ లాంటి సంస్థలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. కాగా జిల్లా వ్యాప్తంగా 60 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు హాజరైనట్లు పిడి కొమ్ము రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం బండెల రాజు, పిఇటి రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, కుమారస్వామి, శ్రీనివాస్, హాకీ కోచ్ ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

## ఎల్టా వారి ఇంగ్లీష్ ఓలింపియాడ్ పరీక్షలను విజయవంతం చేద్దాం

*కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త*

: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో ఆంగ్ల భాష అనేది ఒక విశాల్ రోల్ ను పోషిస్తుంది కావున నేటి ఆధునిక మానవుడు విద్యార్థులు ఇంగ్లీష్ భాష పైన పట్టు సాధించవల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇలా ఆంగ్ల భాష ఇంటర్నేషనల్, లింక్, లైబ్రరి, గ్లోబల్ లాంగ్వేజ్ గా ప్రాచుర్యం పొందిన సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా వారి ఆధ్వర్యంలో నాలుగు స్టేజిలలో తెలంగాణ ఇంగ్లీష్ ఓలింపియాడ్ మరియు ఎలో క్యూషన్ పోటీలను పాఠశాల స్థాయిలో ఈ నెల అనగా డిసెంబర్ 20న, మండల స్థాయిలో జనవరి 3 న, జిల్లా స్థాయిలో జనవరి 18న, రాష్ట్ర స్థాయిలో జనవరి 31 న నిర్వహించబడును. కావున ఈ పోటీలకు అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ట్రైబల్ వెల్ఫేర్ , మోడల్, కేజీ బివి పాఠశాలల 8వ, 9వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కొత్తగూడ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ "ఎల్టా " కన్వీనర్, కో కన్వీనర్ లు, నెల్లుట్ల భాస్కర్ మరియు డాక్టర్ పులుసం సాంబయ్య లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియ జేశారు.

## ఆదివాసీ ల అభివృద్ధి కి దోహద పడని గిర్జన దర్బార్ ఎందుకు :

*కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

ఆదివాసీ గిర్జనుల సంక్షేమం కోసం నెల కొల్పిన మీకృత గిర్జనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఏర్పాటు అయి సుమారు నలభై ఏళ్ళు పై బడి అవుతున్నా ఆదివాసీ చట్టాలు, పిసా, 1/70 చట్టాలను దోపిడీ పాలకుల కబంధ హస్తాల్లో బంధీ అయి ఆదివాసీ గిర్జనుల అభివృద్ధి కి ఏ మాత్రం పాటు పడలేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. ఐటీడీఏ అనే సంస్థ ద్వారా అనేక పథకాలను ప్రవేశ పెట్టినా ఆయా శాఖల అధికారుల ప్రోత్సాహం తోనే అవి దళారుల వశం అవుతూ ఉన్నాయనే వాస్తం అవగతం అయినా ఆ కార్యాలయం లో పని చేసే అధికారులకు కళ్ళకు కనపడినా ఏమి కనబడని విధంగా రాజకీయ కనుసన్నల్లో పనిచేయడం అలవాటు పడిన అధికారులు ఇలాంటి కార్యాలయంలో అవతారం ఎత్తడం సిగ్గుచేటని ఇప్పటి కైనా పీఓ దృష్టి సారించి నిర్వహించ బోయే గిర్జన దర్బార్ లో వచ్చే పిర్యాదు లను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని ఐటీడీఏ అధికారులు ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసమే పని చేసే విధంగా పాటు పడాలని లేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన ఉధృతం చేస్తామని ఆదివాసీ గిర్జనులు సైతం గిర్జన దర్బార్ లో పాల్గొని సమస్యలు విన్నవించు కోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు




## చట్ట విరుద్ధమైన దత్తత శిక్షార్హం

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చినా, తీసుకున్నా అది చట్ట విరుద్ధమని, అది శిక్షార్హమవుతుందని ఎంపిడిఓ వీరస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ అశోక్‌లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అక్రమ దత్తత అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అక్రమ దత్తత జరిగే బాధ్యులకు మూడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా పడే అవకాశం ఉందని, బాలబాలికలను కొనడం, అమ్మడం వంటివి చేస్తే ఐదేళ్ళ కఠిన కారాగార శిక్ష పడే అవకాశముందన్నారు. ప్రస్తుతం చట్టాలు సులభతరంగా మారాయని, క్రమ పద్దతిలో దత్తత మార్గాన్ని సులభతరం చేసుకోవచ్చని, సంబంధిత అధికారులను సంప్రదించి ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరారు. అనంతరం దత్తత అనే అంశంపై ముద్రించిన కరపత్రాలను కార్యాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, సామాజికవేత్త గురుప్రసాద్, పంచాయతి కార్యదర్శులు మోహన్, శేఖర్, కార్యాలయ సిబ్బంది గీత, దీపిక, కరీంపాషా, శ్యాం, నరేష్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి, కోబల్‌తండా గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయ చెక్కులను గురువారం సంబంధిత లబ్దిదారులకు అందజేసినట్లు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తెలిపారు. ఎంపి బలరాంనాయక్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి వీరికి ఆర్థికసాయం మంజూరు చేయించినట్లు తెలిపారు. తీగలవేణికి చెందిన దారావత్ భిక్ష, జాటోతు వాగ్యా, బానోతు ఆజా, దారావత్ హుసేన్, కోబల్‌తండాకు చెందిన బాదావత్ వీర్య, బానోతు మహేష్‌లకు మొత్తం సుమారు రూ.1.50 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, మండల మల్లేష్, శివకృష్ణ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ప్రత్యేకాధికారిగా సోమలక్ష్మి

*కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కేసముద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిగా జె సోమలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఓగా విధులు నిర్వహించిన నీలిమ బ దిలీ ద్వారా కెజిబివికి బదిలీకాగా ఆమె స్థానంలో సోమలక్ష్మి నియమిత ులయ్యారు. కాగా నూతన ఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన సోమలక్ష్మికి ఆ విద్యాలయ ఉపాధ్యాయ బృందం, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించండి

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### స్వయంగా సర్వే తీరును పరిశీలించిన కమీషనర్

*ప్రభాత వార్త వరంగల్ క్రైమ్*

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పారదర్శకం గా నిర్వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. వరంగల్ నగర పరిధి 17 వ డివిజన్ ఆదర్శ కాలనీ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వే తీరు ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న తరుణం లో వాస్తవ సమాచారం నమోదు చేయాలని అర్హులైన లబ్దిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాల తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, ఆర్ ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చేయాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ గాంధీజ్యోతిబాయిపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో భోజనం చేశారు. వంటశాల గదికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ కొత్త మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందేవిధంగా చేయాలన్నారు. కాగా తొగర్రాయి గ్రామంలో మిల్ ను పరిశీలించారు. మైసంపల్లి గ్రామంలో ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి బస్తాలపైన నెంబరింగ్ వేయాలన్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు ఉండవద్దన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ గృహాల సర్వేను పరిశీలించారు. సర్వేను వేగవంతం పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవిచంద్రారెడ్డి, ఎంపిడివో డా.లెక్కల అరుంధతి, ప్రిన్సిపాల్ ఓడెల మల్లయ్య, ఏపిఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, ఆర్ఐ రాంబాబు, సీసీ బాబు, పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి, సీఏ బాబు తదితరులు పాల్గొన్నారు.



# మెడలో మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయిన నిందితుడు అరెస్టు

## సిఐ..ఎస్ఐ లను అభినందించిన ఏసిపి

*ప్రభాత వార్త వరంగల్ క్రైమ్*

కిరణా దుకాణంలో సిగరెట్లు విక్రయించి చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖం పై కారం చల్లి మెడలోని మంగళ సూత్రాన్ని లాక్కొని పారిపోయిన నిందితుడు అరెస్ట్.వివరాల్లోకెళ్తే..మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హుకుం సింగ్ లోధి, వయసు 23 సంవత్సరాలు క్యాలి క్యుటేటర్లు రిపేర్ చేస్తామనే నెపంతో కిరాణం దుకాణాలను రిక్కీ నిర్వహిస్తూ అట్టి దుకాణాలలో ఒంటరిగా ఉన్న మహిళలనే టార్గెట్ చేస్తూ బంగారు చైన్ దొంగతనాలు చేస్తూ ఉంటాడు.. గత రెండు నెలల క్రితం సిద్దిపేటలో గది అద్దెకు కావాలనే నెపంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మెడలోని చైన్ దొంగతనం చేసి పారిపోయిడు. అదే విధంగా ఈనెల తేది..10122024 మధ్యాహ్నం సుమారు 3;30 గంటల సమయంలో వరంగల్ ఏనుమాముల స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో2 కిరాణం దుకాణంలో కొండపర్తి సుమలత అనే మహిళ ఒంటరిగా ఉండడం గమనించి సిగరెట్ ను విక్రయించి చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖం పై కారం పొడిని చల్లి మహిళ మెడలోని మంగళ సూత్రాన్ని లాక్కొని పారిపోయాడు. ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఏనుమాముల పోలీసులు ఎంతో చాకచక్యంగా నిందితుడైన హుకుం సింఘ్ లోధిని అదుపులోకి తీసుకొని మహిళ మెడలో నుండి దొంగిలించిన రెండున్నర తులాల బంగారు మంగళసూత్రాన్ని రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిందితున్ని పట్టుకోవడంలో ఎంతో ప్రతిభ కనబరిచిన ఏనుమాముల సిఐ రాఘవేందర్, ఎస్ ఐ శ్రీకాంత్ తో పాటు సిబ్బందిని మామునూరు ఏసీపి బి.తిరుపతి అభినందించారు.



# కార్మికుడి బిడ్డగా కార్మికులకు అండగా ఉంటా

## కార్మిక భవనం పునర్ నిర్మాణానికి కృషి చేస్తా

## ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*ప్రభాత వార్త వరంగల్ క్రైమ్*

వరంగల్ నగరం నడిబొడ్డున కోట్ల విలువ చేసే అజంజాహి మిల్లు కార్మిక భవనం స్థలం కబ్జా చేసి ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త వాణిజ్య సముదాయాన్ని నిర్మాణానికి భూమి పూజ చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఈ అంశంపై గురువారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల మందికి ఉపాధిని ఇచ్చిన అజంజాహి మిల్లు కార్మిక భవన స్థలం అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకొని కబ్జాదారుల పై ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ డిమాండ్ చేశారు. అజంజాహి మిల్లు కార్మికుల పట్ల బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి వారికి అండగా ఉందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ స్థలంలోనే అజంజాహి మిల్లు విశ్రాంత కార్మికులకు కార్మిక భవన నిర్మాణానికి నేనే మొదటి అడుగు వేస్తానని అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటల్లో స్పష్టత లేకపోవడం ఆయన మాటల్లోనే అర్థమవుతోందని కార్మికుల స్థలం కార్మికుల పక్షానే ఉందన్నారు. అట్టి కార్మికుల స్థలం లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపడితే ఊరుకునే ప్రసక్తే లేదని కార్మికుల పక్షాన పోరాడడానికి బిఆర్ఎస్ పార్టీ పక్షాన కార్మికుడి బిడ్డగా నేను సిద్ధంగా ఉంటానని అన్నారు. కొందరు నాయకులు వారే దగ్గర ఉండి మరి తతంగం నడిపిస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అని తెలిసి చేస్తూ నాకేం తెలియదని మాట్లాడం



విడ్డూరమని అన్నారు. ఈ సందర్భంగా కొందరిని సూటిగా ప్రశ్నిస్తున్న అధికారంలోకి రాగానే నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని వర్ధం షాపింగ్ మాల్ ఎందుకు కూల్చారు మరల ఎందుకు అనుమతులు ఇచ్చారని ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులను పావులుగా వాడుకోలేదా అని ప్రశ్నించారు.. మరల మీకు మీకు బేరం కుదిరిందని ఆ వ్యాపారవేత్తను ఇబ్బంది పెడుతలేరా, మరి ఇక్కడ కొబ్బరికాయ కొట్టారు కానీ బేరం కుదర లేదా అని ఎద్దేవా చేశారు. అన్ని పార్టీలతో పాటు ప్రతిపక్షాలు ప్రజలు నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పక్కకు పెడుతున్నారా లేదా వ్యతిరేకత ఉందని దూరం సాగించే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనప్పటికీ అజంజాహి మిల్లు స్థలం లో కార్మికులకు ఎలాంటి చిన్న మోసం జరిగిన రానున్న రోజుల్లో ఎంతటి వారినైనా వదలే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కొట్లాడటానికి మేము సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో అయినా ఇప్పుడైనా నా పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ నా నిజాయితీ నిరూపించుకోవడానికి నేనెప్పుడు సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి,మారుపల్ల రవి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్, కొంతం తార మోహన్, ఆర్ టి ఏ మాజీ సభ్యులు గోరంట్ల మనోహర్, మహిళ నాయకురాలు సింగిరెడ్డి యశోద, పాల్గొన్నారు.

# కార్మిక భవనం స్థలం విషయంలో నేను జోక్యం చేసుకోనునేనెప్పుడూ కార్మికుల పక్షాన్నే నిలబడతా..!

## కార్మిక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తా

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

*ప్రభాత వార్త వరంగల్ క్రైమ్*

కార్మిక భవనం స్థలం విషయంలో నా ప్రమేయం ఉండదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఓ సిటీ లోని తన క్యాంప్ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వారి ఆశీర్వాదం తోనే ఒక బిసి నాయకునిగా ఇంతవరకు వచ్చానని అంటే అది ప్రజల పుణ్యమే. గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడూ కబ్జా ధారునిగా తనకు పేరు లేదన్నారు. ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త ఓం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైద్రాబాద్ లో నన్ను కలిశారు. నమశ్శివాయ ను దగ్గరికి తీయడంలో నా స్వార్థం కూడా ఉందని, ఎందుకంటే గత టిఆర్ఎస్ పార్టీ పెద్దలకు అత్యంత సన్నితుడుగా నమఃశ్శివాయ మెదిలాడని ముఖ్యంగా టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత లకు దూరం అవుతారని అనుకున్నా.. అందుచేతనే ఆతన్ని దగ్గరికి తీసాను. వారి ఆహ్వానం మేరకు భూమి అనగానే వెళ్లానే తప్ప కబ్జాలు ప్రోత్సహించే నాయకున్ని కాదని నేను ఎప్పుడూ కార్మికుల పక్షాన్నే ఉంటానని అజంజాహి మిల్లు కార్మిక భవనం స్థలం కుడా పరిధిలో లేదు. అజంజాహి మిల్లు గ్రౌండ్ లోనీ స్థలాన్ని కొండా మురళీధర్ రావు కబ్జా చేశాడని కొందరు అబద్దపు ప్రచారం చేస్తున్నారు. కార్మిక భవనం స్థలంలో అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని పేద ప్రజలను ఆదుకోవడమే తప్ప, కబ్జాలకు పాల్పడడం, కబ్జాలు చేసే వారిని ప్రోత్సహించడం కొండా మురళీ చరిత్రలో లేదని పేర్కొన్నారు. అజాంజాహి భూముల జోలికి వెళ్లిన వాళ్ళు అందరు నష్టపోయారు. అజంజాహి భూమి మీద హక్కు పూర్తిగా ఆ కార్మికులదేనని అట్టి స్థలం పేద కార్మికులకే చెందాలని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు, తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సజావుగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*జనగాము రూరల్, డిసెంబరు19 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి సొంత ఇంటికలను నిజం చేసేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. గురువారం జిల్లాలోని శామీర్‌పేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా సర్వేయర్ లు చేస్తోన్న సర్వే సరళిని పరిశీలిస్తూ క్రమబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. అదే విధంగా తానే స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, సొంత స్థలం కలిగి ఉన్నారా? నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? అని తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు గాను చేపట్టిన ఈ సర్వేను సజావుగా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సమయంలోగా ఈ సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్‌వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.